TIMES OF VARTHA (28-01-24)fF_times of varha main (13-2).qxd 1/28/2024 6:10 AM Page 1


# టైమ్స్ ఆఫ్ వార్త

ఎడిటర్ : గూడూరు జనార్ధన్ రెడ్డి

తెలుగు దినపత్రిక

SCAN ME

తెలంగాణ | ఆదివారం, 28 - జనవరి - 2024 | సంపుటి : 16 | సంచిక : 203 | పేజీలు 08 | వెల : 6/-




## కాళేశ్వరంపై నిపుణుల కమిటీ

- కృష్ణా జలాలు, ప్రాజెక్టులపై త్వరలో అఖిలపక్షం
- మూడు బ్యారేజీలపై సమగ్ర అధ్యయనం
- నివేదిక ఆధారంగానే తదుపరి చర్యలు
- తక్కువ ఖర్చులో ఎక్కువ ఆయకట్టుకు ప్రాధాన్యం:
- సాగునీటిశాఖ సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

కాళేశ్వరం ప్రాజెక్టు పరిధిలోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ళ బ్యారేజీల నాణ్యతపై నిపుణుల కమిటీ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి నిర్ణయించారు. బ్యారేజీల పటిష్టత, కుంగిపోయిన పిల్లర్ల విషయంలో ఎలాంటి చర్యలు తీసుకోవాలో లోతుగా, సమగ్రంగా అధ్యయనం చేయాలని ఆదేశించారు. ఆ కమిటీ ఇచ్చే నివేదిక ఆధారంగానే ముందుకు వెళ్లాలని సూచించారు. తాత్కాలికంగా హడావుడి చేసి మరోసారి తప్పులకు తావివ్వద్దని సాగునీటిపారుదల శాఖను సీఎం అప్రమత్తం చేశారు. సాంకేతికంగా అన్నీ విషయాలను పరిగణనలోకి తీసుకొని తదుపరి మరమ్మతులు, పునరుద్ధరణ చర్యలపై నిర్ణయం తీసుకోవాలన్నారు. గతంలో అధికారంలో ఉన్న వాళ్లు చేసిన తప్పులకు ఇప్పటికే తెలంగాణకు భారీ నష్టం వాటిల్లిందని గుర్తు చేశారు. సుమారు లక్షన్నర కోట్లతో చేపట్టిన ఈ భారీ ప్రాజెక్టు రిపేర్లకు ఎనిమిది, పది వేల కోట్లు అవసరమయితే ఖర్చుకు ఆలోచించాల్సింది లేదన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజల ప్రయోజనాల కోసం ఎక్కడా రాజీ పడబోమన్నారు. శనివారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డితో కలిసి సీఎం సమీక్ష నిర్వహించారు. కేంద్ర జల సంఘం(సీడబ్ల్యూసీ), నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ(ఎన్‌డీఎస్‌ఏ) నిపుణులతో పాటు, రాష్ట్రంలోని ఇరిగేషన్ ఇంజినీర్లతో నిపుణుల కమిటీ ఏర్పాటు చేయాలని సీఎం సూచించారు. రెండు మూడు రోజుల్లోనే వీరందరితో మరోసారి సమావేశం ఏర్పాటు చేయాలని చెప్పారు. నాతోపాటు పాటు సాగునీటి శాఖ మంత్రి కూడా ఇందులో పాల్గొంటారని చెప్పారు. మేడిగడ్డ బ్యారేజీకి సంబంధించి కుంగిన ఫిల్లర్లను రిపేర్లు చేయిస్తే సరిపోతుందా ? లేదా ఉన్నవి తొలిగించి కొత్తవి కట్టాలా ? కొన్నింటిని రిపేర్లు చేసి కొన్నింటిని కొత్తగా నిర్మిస్తే సరిపోతుందా ? అనేది ఈ కమిటీతో సమగ్రంగా అధ్యయనం చేయిస్తామని స్పష్టం చేశారు.

**కృష్ణాజలాలపై అఖిలపక్షం :** కష్ణా జలాల్లో మన రాష్ట్ర నీటి వాటాలు, కష్ణాపై ఉన్న ప్రాజెక్టులకు సంబంధించిన అంశాలపై త్వరలోనే అఖిలపక్ష సమావేశం

మిగతా 8లో..

# త్వరలో కుల గణన!

**కళ్యాణలక్ష్మి లబ్ధిదారులకు నగదుతో పాటు తులం బంగారం**

**నియోజకవర్గానికో ఇంటిగ్రేటెడ్ ఎడ్యుకేషన్ హబ్**

**గురుకుల భవనాల నిర్మాణానికి స్థలాల కేటాయింపు**

**గ్రీన్ ఛానల్ ద్వారా డైట్, కాస్మోటిక్ చార్జీల చెల్లింపు : బీసీ, ఎస్సీ, ఎస్టీ సంక్షేమ విభాగాల సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

"రాష్ట్రంలో త్వరలోనే కుల గణన చేపడతాం. ఎన్నికల ముందు తెలంగాణ ప్రజలకిచ్చిన మాట ప్రకారం తమ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. అసెంబ్లీ సమావేశాల్లో ఇందుకు సంబంధించి బిల్లు ప్రవేశపెట్టేందుకు కసరత్తు చేస్తున్నాం. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు నగదుతో పాటు తులం బంగారం అందించేందుకు అంచనా బడ్జెట్‌ను రూపొందిస్తున్నాం" అని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి తెలిపారు. శనివారం సచివాలయంలో బీసీ, మైనారిటీ, గిరిజన సంక్షేమ శాఖలపై మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్కతో కలిసి ఆయన సమీక్ష నిర్వహించారు. కుల గణనకు అవసరమైన చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా అధికారులను సీఎం ఆదేశించారు. అద్దె భవనాల్లో ఉన్న సంక్షేమ గురుకుల పాఠశాలల పూర్తి వివరాలను అందించాలని సూచించారు. వీటికి సొంత భవనాలను నిర్మించేందుకు ఎంత ఖర్చవుతుందో విడివిడిగా ప్రతిపాదనలు సిద్ధం చేయడంతో పాటు యుద్ధ ప్రాతిపదికన నిర్మాణానికి సరిపడే స్థలాలు ఎక్కడెక్కడ ఉన్నాయో గుర్తించాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ హాస్టళ్లు, గురుకులాల్లో చదువుతున్న విద్యార్థులకు ఇచ్చే డైట్, కాస్మోటిక్ ఛార్జీలు, వంట బిల్లులు పెండింగ్ లేకుండా గ్రీన్ ఛానల్ ద్వారా చెల్లింపులు చేయాలని అన్నారు. మహాత్మ జ్యోతిభాపూలే ఓవర్ సీస్ స్కాలర్ షిప్ స్కీమ్‌ను మరింత సమర్థంగా అమలు చేయాలని సీఎం ఆదేశించారు. అత్యున్నత విదేశీ యూనివర్సిటీలను గుర్తించి వాటిలో చదివేందుకు వెళ్లే విద్యార్థులకు ఈ స్కీమ్ లో మొదటి ప్రాధాన్యమివ్వాలని సూచించారు. సంక్షేమ గురుకుల విద్యా సంస్థలన్నీ వేర్వేరు చోట్ల విడివిడిగా కాకుండా ఇంటిగ్రేటెడ్ ఎడ్యుకేషన్ హబ్ ఏర్పాటు చేయాలన్నారు. నియోజకవర్గానికి ఒక ఇంటిగ్రేటెడ్ హబ్ నిర్మించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని చెప్పారు. దీంతో పాఠశాలల నిర్వహణ, పర్యవేక్షణ, మరింత మెరుగవుతుందని అన్నారు. ఎక్కువ మంది విద్యార్థులు ఒకే ప్రాంగణంలో చదువుకోవటం ద్వారా వారిలో ప్రతిభా పాటవాలతో పాటు, పోటీ తత్వం పెరుగుతుందని సీఎం అభిప్రాయపడ్డారు. అన్ని నియో జకవర్గ కేంద్రాల్లో ఎడ్యుకేషన్ హబ్ ల నిర్మాణానికి సరి పడే స్థలాలను గుర్తించాలనీ, వీలు కాకుంటే ప్రత్యా మ్నాయంగా అదే సెగ్మెంట్లో మరో పట్టణం లేదా మండల కేంద్రాలను ఎంచుకోవాలని సూచించారు. ఇప్పటికే 20 ఎకరాలకుపైగా విస్తీర్ణమున్న ప్రాంగణాల్లో మిగతా భవనాలు నిర్మించి హబ్ గా తీర్చిదిద్దే అవకాశాలుంటే పరిశీలించాలని ఆదేశించారు. వీటి నిర్మాణం, నిర్వహణకు కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబులిటీ (సీఎస్ఆర్) కింద నిధులు సమీకరించాలని సూచించారు. బీసీ స్టడీ సర్కిళ్లను ప్రతి పార్లమెంట్ నియోజకవర్గం యూనిట్ గా ఏర్పాటు చేసే అంశంపై అధ్యయనం చేయాలని సూచించారు. ఈ సమావేశంలో బీసీ సంక్షేమ శాఖ ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, ప్రభుత్వ ప్రదాన కార్యదర్శి శాంతికుమారి, సంబంధిత శాఖల అధికారులు ఈ సమీక్షలో పాల్గొన్నారు



## మేడారం జాతర పోస్టర్‌ను ఆవిష్కరించిన సీఎం రేవంత్ రెడ్డి



మేడారం సమ్మక్క, సారాలమ్మ జాతర పోస్టర్‌ను శనివారం హైదరాబాద్‌లోని సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు సీతక్క, కొండా సురేఖ, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్ సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి ఇతర అధికారులు పాల్గొన్నారు.

### జాతరకు వచ్చే భక్తులకు మెరుగైన వైద్య సేవలు : మంత్రి దామోదర్ రాజనర్సింహ

మేడారం జాతరకు తరలివచ్చే భక్తులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అధికారులను ఆదేశించారు. ఈ మేరకు శనివారం సచివాలయంలో ఆ శాఖపై ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. జాతర ప్రాంగణంలో అవసరమైన మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేయాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో వైద్య సాయం అందించడానికి అంబులెన్స్‌లను సిద్ధం చేసుకోవడంతో పాటు డాక్టర్లు, వైద్య సిబ్బంది, అవసరమైన మందులు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలన్నారు.

# రోడ్డు కోసం.. సొంతిల్లు నేలమట్టం

- కామారెడ్డి ఎంఎల్ఏ కెవిఆర్ దొడ్డ మనసు
- ఇల్లు, ఇంటి స్థలం విలువ రూ.6 కోట్లపైనే
- ప్రజలకు అసౌకర్యం కలగొద్దని
- అందరూ పట్టణ అభివృద్ధికి సహకరించాలి
- కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - కామారెడ్డి ప్రతినిధి

ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల సమయంలో తన సొంత మేనిఫెస్టోను ప్రకటించి అంద ర్నీ సంభ్రమాశ్చర్యాలకు గురిచేసిన బిజెపి నాయకుడు, ప్రస్తుత కామారెడ్డి ఎంఎల్ఏ కాటిపల్లి వెంకట రమణారెడ్డి తాజాగా తన గొప్ప మనసును చాటుకున్నారు. రోడ్డు విస్తరణ కోసం తన సొం త ఇంటినే కూల్చివేస్తూ ఆదర్శంగా నిలిచారు. కామారెడ్డి పట్ట ణంలోని పాతబస్టాండు నుంచి అడ్లూరు రోడ్డు వరకు ఎన్నో ఆటంకాలు ఎదురయ్యాయి. ఇదే రోడ్డులో ఎంఎల్ఏ కాటిపల్లి వెంకట రమణారెడ్డి ఇల్లుతోపాటు కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ ఇల్లు కూడా ఉంది. ట్రాఫిక్ పెరగడంతో ఈ ఏరియాలో పలు ఆక్రమణలతో రోడ్డు ఇరుగ్గా మారింది. ఈ నేపథ్యంలో ఎంఎల్ఏ కెవిఆర్







తన సొంత ఇంటినే కూల్చేందుకు ముందుకు వచ్చారు. ప్రజా రవాణా స జావుగా సాగేందుకు అధికారుల సమ క్షంలో ఆయన తన ఇంటిని, స్థలాన్ని కూలగొట్టించారు.

సుమారు వెయ్యి గజాల స్థలం తో పాటు ఇల్లు కలిపి ఆరు కోట్ల రూపాయల విలువ ఉంటుంద ని అంచనా. దీనిని మున్సిపల్ అధికారులకు అప్పగించారు. ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా భావించిన ఆయన సొంత ఇంటితోనే రోడ్డు వెడల్పు పనులు జరిగేందుకు శ్రీకారం చుట్టి, తన దొడ్డ మనసును చాటుకున్నారు. ఇందులో భాగంగానే ఆయన తన ఇంటిని ఖాళీ చేసి రెండు వారాల క్రితమే ఎంఎల్ఏ క్యాంపు కా ర్యాలయానికి మకాం మార్చారు. కాగా, కామారెడ్డి రాజ కీయ చరిత్రలో అందరికీ ఆదర్శంగా నిలుస్తున్న ఎంఎల్ఏ కాటిపల్లి వెంకట రమణా రెడ్డి తీసుకున్న గొప్ప నిర్ణయాన్ని స్థానికులు వే నోళ్ల పొగుడుతున్నారు.

# ఇందిరమ్మ డెయిరీ ఏర్పాటు చేస్తా



**మహిళలను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దుతాం**

**చిన్న మండవ గ్రామానికి ఆర్టీసీ బస్సు వేయిస్తాను.**

**చింతకాని మండలంలో అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**

టైమ్స్ అఫ్ వార్త - చింతకాని

స్వయం సహాయక సంఘంలో ఉన్న మహిళ సభ్యులను పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా నియోజకవర్గంలో ఇందిరమ్మ డెయిరీ ని ఏర్పాటు

మిగతా 8లో..

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
ఆదివారం,
28-01-2024


## 'కనీస వేతనాలు, రెగ్యులరైజేషన్ కై పోరాడుదాం'



### ప్రగతిశీల కేజీబీవీ నాన్ టీచింగ్, వర్కర్స్ యూనియన్ (ఇఫ్ట్ )

టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్

ప్రగతిశీల కెజిబివి నాన్ టీచింగ్, వర్కర్స్ ఆధ్వర్యంలో నాన్ టీచింగ్, వర్కర్స్ డిమాండ్లతో కూడిన క్యాలెండర్ ను, మాక్లూర్ కేజీబీవీ ప్రత్యేక అధికారిని ప్రగతి ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర నాయకులు బి.ఈశ్వరి మాట్లాడుతూ కేజీబీవీల్లో పనిచేస్తున్న నాన్ టీచింగ్, వర్కర్స్ కు ఇప్పటికీ కనీస వేతనాలు అమలు కావడం లేదన్నారు. వీరికి పీఎఫ్, ఈఎస్ఐ లాంటి ఆరోగ్య, ఉద్యోగ భద్రత లేదన్నారు. కనీస వేతనాలు అమలు కాక, శ్రమదోపిడికి గురవుతున్నారన్నారు. కాంటాక్ట్, ఔట్ సోర్సింగ్ కార్మికులకు వేతనాలు పెంచుతూ ప్రభుత్వం ఇచ్చిన జీవో నెం.60 కూడా వీరికి అమలు కావడం లేదన్నారు. పని భారం పెరిగినా ఖాళీలు భర్తీ చేయడం లేదన్నారు. ఇంటర్ కాలేజీలుగా అప్ గ్రేడ్ ఐన కేజీబీవీల్లో పనిభారం మరింత తీవ్రంగా ఉందన్నారు. కనీస వేతనాల చట్టాన్ని అమలు చేయాలని, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. కేజీబీవీల్లో పనిచేసిన సిబ్బందికి ప్రభుత్వ ఉద్యోగాల్లో సర్వీస్ వెయిటేజీ ఇవ్వాలన్నారు. అలాగే ఎక్స్పిరియన్స్ సర్టిఫికెట్లు ఇవ్వాలన్నారు. కాలేజీలుగా అప్ గ్రేడ్ అయిన కేజీబీవీల్లో కుక్, స్వీపర్, అటెండర్, స్కావేంజర్ పోస్టులను భర్తీ చేయాలన్నారు. కంప్యూటర్, ఒకేషనల్ ట్రైనర్లకు ఫుల్ టైం వేతనాలు ఇవ్వాలన్నారు. ఏ.ఎన్.ఎంల నైట్ డ్యూటీలను 03 రోజుల నుండి ఒక రోజుకు తగ్గించాలన్నారు. పదవీ విరమణ చేసిన వారికి గ్రాట్యుటీ చెల్లించాలన్నారు. చనిపోయిన వారి కుటుంబానికి 10 లక్షల రూపాయల ఎక్స్ గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్మికుల డిమాండ్లను తుంగలో తొక్కిన కేసీఆర్ సర్కారుకు గద్దె దింపామని, రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేనిచో పై డిమాండ్ల సాధన కోసం యూనియన్ నాయకత్వంలో పోరాడుతామన్నారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో కేజీబీవీ సిబ్బంది మోతి, రమ, శారద, విజయమ్మ, చంద్రకళ, నిర్మల, సావిత్రి, ఆండాలు, సాయమ్మ, తోయాబా తదితరులు పాల్గొన్నారు.

## సిద్దిపేట జిల్లా జనరల్ ప్రభుత్వ దవాఖనలో సదరన్ క్యాంపు

### జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి జయదేవ్ ఆచార్య..

టైమ్స్ ఆఫ్ వార్త - సిద్దిపేట జిల్లా ప్రతినిధి

సిద్దిపేట జిల్లా జనరల్ ప్రభుత్వ దవాఖనలో ఫిబ్రవరి,1,8,15,22,29, మార్చి 7,14,21, 27,తేదీలలో దివ్యాంగుల గుర్తింపు శిబిరం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి జయదేవ్ ఆచార్య ఒక ప్రకటన ద్వారా తెలిపారు, ఈ అవకాశాన్ని జిల్లాలోని అన్నిమండలా గ్రామీణ ప్రాంతాల దివ్యాంగులు మీసేవ సెంటర్ లో జనవరి 31 తేదీ రోజున ఉదయం 11:30 గంటలకు స్లాట్ లు ఓపెన్ చేయబడతాయని తెలిపారు. తమకు సంబంధించిన అంగవైకల్యం తో స్లాట్ బుక్ ఫారం-ఏ నమోదు చేయించుకుని, రసీదు ఆధార్ కార్డుల కాఫీతో అభ్యర్థులకు కేటాయించిన తేదీ రోజులలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు కోమటి చెరువు దగ్గరలో గల ప్రభుత్వ ఆసుపత్రిలో హాజరు కావాలని, ఆన్లైన్లో స్లాట్ నమోదు కాని వారు క్యాంపు కు హాజరు కావలసిన అవసరం లేదని తెలియజేశారు.

## దేవాలయాల్లో చోరీ



టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్



మాక్లూర్ మండల కేంద్రంలో రెండు వేరు వేరు దేవాలయాల్లో చోరీ జరిగింది. ఆలయాల క్షమిటి పెద్దలు తెలిపిన ప్రకారం వివరాలి ఇలా యున్నాయి. పెద్దమ్మ తల్లి దేవాలయంలో రెండు ముక్కుపుడకలు ఒక్కొక్కటి 3 గ్రాముల బంగారం, అలాగే దేవాలయముగల హుండీ కానుకలు, దాదాపు 5 నుండి 6 వేల రూపా యలు, గుర్తు తెలియని దొంగలు దొసుకెళ్లినట్లు ఆలయ కమిటి పెద్దలు తెలిపారు. అలాగే ప్రక్కనేగల రేణుక ఎ ల్లమ్మ ఆలయములో, ఉత్సవవిగ్రహానికి సంభం చిన 3 గ్రాముల బంగారం పుస్తెలు, అలాగే అమ్మవారి విగ్రహ పుస్తెలు 3 గ్రాములు మొత్తం 6 గ్రాములు బంగారం, వెండి మట్టెలు 4 గ్రాముల అలాగే రేణుక ఎల్లమ్మ గుడిలోగల హుండీ కానుకలు దాదాపు 15 వేల రూపాయలనుండి 20 వేల వరకు దొంగలు దొసుకెల్లారని రేణుకమాత ఆలయకమిటి తెలిపింది.

## ఘనంగా శ్రీ నాగార్జున స్టార్ కిడ్స్ విద్యాలయ హై స్కూల్లో సైన్స్ ఫెయిర్

### సైన్స్ ఫెయిర్ ద్వారా పేరెంట్స్ పిల్లలకు ఇంట్రెస్ట్ ఉన్న రంగాల్లో ప్రోత్సహించడం ద్వారా లక్ష్యాన్ని సాధిస్తారు..

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా కూకట్‌పల్లి ఆల్విన్ కాలనీ లోని శ్రీ నాగార్జున స్టార్ కిడ్స్ విశ్వవిద్యాలయంలో స్కూల్ కరస్పాండెంట్ కమలాకర్‌రావు ఆధ్వర్యంలో విద్యార్థులచే సైన్స్ ఫెయిర్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. మాట్లాడుతూ ఈ సైన్స్ ఫెయిర్ ద్వారా పిల్లలకు సబ్జెక్టు మీద అవగాహన పెంచుకునే అవకాశం ఉందని పిల్లలకు స్కూల్ టీచర్స్ పేరెంట్స్ వారికి ఇంట్రెస్ట్ ఉన్న రంగాల్లో ప్రోత్సహించడం ద్వారా వారు అనుకున్న లక్ష్యాన్ని సాధిస్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్కూలు టీచర్స్, పిల్లల తల్లిదండ్రులు, పాల్గొన్నారు.



## 'ఇప్పట్లో పంచాయతీ' లేనట్టే..?!

# పంచాయితీల్లో ప్రత్యేక పాలనే!


### పెద్ద గ్రామ పంచాయతీలకు తహసీల్దార్లు, ఎంపీడీవోలు..

### అన్ని శాఖల అధికారుల వివరాల సేకరణ..

### సిద్ధమైన ప్రత్యేక అధికారుల జాబితా..

### ప్రభుత్వం జనవరి 29 నా ఉత్తర్వులు జారీ చేసే అవకాశం.!...







టైమ్స్ ఆఫ్ వార్త - సిద్దిపేట జిల్లా ప్రతినిధి

స్థానిక సంస్థల ఎన్నికలు ఆలస్యమయ్యే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ప్రస్తుత సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు, వార్డు సభ్యుల పదవీ కాలం ఫిబ్రవరి 1తో ముగియనుంది. మరో 5 రోజుల్లో పంచాయతీ ఎన్నికలు జరిగే అవకాశం కనిపించడం లేదు. ఎన్నికలు నిర్దేశిత గడువులోగా జరగవని, ప్రత్యేకాధి కారుల పాలన తప్పనిసరని ఉన్నతాధికారులు స్పష్టం చేస్తున్నా రు. ఇప్పటికే పంచాయతీరాజ్ శాఖ ప్రత్యేకాధికారుల జాబితా ను రూపొందించే పనిలో అధికార యంత్రాంగం నిమగ్నమై ఉన్నట్లు సమాచారం. 2019లో పంచాయతీ ఎన్నికలకు జనవరి 1న ఎన్నికల షెడ్యూల్, నోటిఫికేషన్ వెలువడింది. జిల్లా వ్యాప్తంగా జనవరి 21, 25, 30 తేదీల్లో మూడు దశల్లో ఎన్నికలు నిర్వహించారు. ఫిబ్రవరి 1న సర్పంచ్‌లు, వార్డు సభ్యులు బాధ్యతలు స్వీకరించారు. తాజాగా పదవీకాలం ముగియనుండటంతో సిద్దిపేట జిల్లా వ్యాప్తంగా మొత్తం 499 గ్రామపంచాయతీలు ఉండగా దీనికి సంబంధించి ప్రభుత్వం ఈనెల 29న తహసిల్దారులు, ఎంపీడీవోలు, హెడ్మాస్టర్లు, స్కూల్ అసిస్టెంట్స్, జూనియర్ అసిస్టెంట్లను ప్రభుత్వం ప్రత్యేక అధికారులుగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేయనున్నట్లు తెలుస్తుంది.

### పర్సన్ ఇన్‌చార్జులకు అవకాశం లేని కొత్త చట్టం

నూతన పంచాయతీరాజ్ చట్టం ప్రకారం నిర్దేశిత గడువు లోగా ఎన్నికలు నిర్వహించాలి. లేని పరిస్థితుల్లో ప్రత్యేకాధి కారులను నియమించి పల్లెపాలనను కొనసాగించాల్సి ఉంటుంది. పదవీకాలం పూర్తయిన తదనంతరం ఆయా పాలకవర్గాలను పర్సన్ ఇన్‌చార్జులుగా నియమించేందుకు కొత్తచట్టం అనుమతించడం లేదు. అలా వారిని నియమిం చాలంటే అసెంబ్లీలో చట్టసవరణ లేదా ఆర్డినెన్స్‌ను తీసుకు రావాల్సి ఉంటుంది. ప్రస్తుత ప్రభుత్వం ప్రత్యేకాధికారుల పాలనకే మొగ్గు చూపుతున్నట్లుగా తెలుస్తోంది.

### మండలస్థాయి అధికారులతో..

గ్రామపంచాయతీలకు మండలస్థాయి ప్రత్యేక అధికారులను నియమించనున్నట్లు అధికార వర్గాలు చెబుతున్నారు. లోక్‌సభ ఎన్నికల గడువు సమీపిస్తున్న నేపథ్యంలో ఎన్నికల నిర్వహణలో భాగస్వామ్యం లేని శాఖల అధికారులను ప్రత్యేకాధి కారులుగా నియమించాలనే అలోచనలో జిల్లాయంత్రాంగం ఉన్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా మండల పరిషత్‌లోని సూపరింటెండెంట్, ఎంపీఓ, వ్యవసాయాధికారులు, పశువైద్యాధి కారులు, ఐసీడీఎస్, ఇంజినీరింగ్ విభాగాలకు చెందిన ఏఈల ను నియమించనున్నట్లు సమాచారం. మేజర్ పంచాయతీలకు జిల్లా స్థాయి అధికారులను నియమించేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తోంది. కోవిడ్ కారణంగా రెండేళ్లు పూర్తి స్థాయిలో పాలన అందిచలేకపోయామని, ఆ మేరకు తమ పదవీ కాలన్ని పొడిగించాలని సర్పంచ్ సంఘాలు కోరుతున్నారు.

### భారీగానే ఆశావహుల సంఖ్య..

సర్పంచ్‌ల పదవీకాలం ముగియనుండటంతో పదవులను ఆశిస్తున్న వారి సంఖ్య ఈసారి భారీగానే ఉండనుంది. కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో ఆ పార్టీ అండదండలతో బరిలో ఉండే వారు ఎక్కువే అని చెప్పవచ్చు. కొందరు ఎలాగైనా బరిలో ఉండాలనే కోరికతో ఇప్పటికే ఆయా గ్రామాల్లో స్వచ్ఛంద సేవలు చేపడుతున్నారు. మరికొందరు స్థానికంగా చేపట్టే పలు కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్నారు. ఈ ఎన్నికలు పార్టీ గుర్తు మీద జరగవు. పోటీ చేసే అభ్యర్థులకు పార్టీ మద్దతు మాత్రమే ఇస్తుంది. దీంతో ప్రధాన పార్టీల మద్దతు తమకు కావాలని నియోజకవర్గాల్లో ముఖ్య నేతల చుట్టూ ఆశావహులు చక్కర్లు కొడుతున్నారు. సర్పంచ్ పదవి ఆశించే వారు ఈసారి తాను పోటీలో ఉంటానని మనసులో మాట చెబుతున్నారు. ప్రధానంగా మండల కేంద్రాలు, పెద్ద పంచాయతీల్లో సర్పంచ్ అభ్యర్థులకు డిమాండ్ ఏర్పడింది.

### జీఓ తీసుకురావాలి...

సర్పంచ్‌గా ఎన్నికైన నాటి నుంచి పని చేసే అవకాశం లేకుండాపోయింది. రెండేళ్లు కరోనాకు పోయింది. సర్పంచ్‌లనే పర్సన్ ఇన్‌చార్జులుగా నియమించేలా జీఓ తీసుకురావాలి. ప్రత్యేకాధికారుల పాలనలో గ్రామాల్లో అభివృద్ధి కుంటు పడుతుంది. అధికారులు అందుబాటులో ఉండదు. జవాబు దారీతనం కొరవడుతుంది. సర్పంచ్‌లు ఉంటే ఆ సమస్య తలెత్తదు.ఎన్నికలు జరిగే వరకు ఇప్పుడున్న సర్పంచ్‌లను కొనసాగించాలని ప్రజలు కోరుతున్నారు.

## "గూడు" చెదిరిపాయే..

## కన్నీళ్లతో వృద్ధుల "గుండెలు" పగిలిపోయే..

### అగ్ని ప్రమాదంతో సిలిండర్ పేలి పూరి గుడిసె దగ్నం..

### సుమారు రెండు లక్షలకు పైగా ఆస్తి నష్టం..

### కన్నీరు మున్నీరుగా రోదిస్తున్న వృద్ధ దంపతులు..

### అగ్ని ప్రమాదం జరిగిన సంఘటన స్థలాన్ని పరిశీలించిన స్థానిక తహసిల్దార్ సురేఖ, వపోలీస్ అధికారులు..




టైమ్స్ ఆఫ్ వార్త - సిద్దిపేట జిల్లా ప్రతినిధి





సిద్దిపేట జిల్లా కోహెడ గ్రామపంచాయతీ పరిధిలో శనివారం ఉదయం గ్యాస్ సిలిండర్ పేలి పూరి గుడిసె పూర్తిగా దగ్ధమైంది.ఇంట్లో ఉన్న వస్తువులు కాలి బూడిద కావడంతో వృద్ధ దంపతులు కన్నీరు మున్నీరుగా విలపించారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం, వేల్పుల చంద్రయ్య, వేల్పుల పోషవ్వ దంపతులు మాదిగ కులస్తులు వారికి ఇచ్చిన మాన్యం భూమిలో పూరి గుడిసె ఏర్పాటు చేసుకుని, నాలుగు సంవత్సరాల క్రితం నుండి జీవనం కొనసాగిస్తున్నారు. వీరు బ్రతుకుదేరువు నిమిత్తం మేకల కాపరిగా, వ్యవసాయ కూలీలుగా పనిచేస్తూ బ్రతుకు వెళ్ళదిస్తున్నారు. ప్రమాదం జరిగిన సమయంలో వ్యవసాయ కూలి పని చేసుకోవడానికి వెళ్లారు. పూరి గుడిసెలో అకస్మాత్తుగా మంటలు చెలరేగడం చూసిన గ్రామస్తులు మేకల దొడ్డిలో ఉన్న మేకలను తరలించి జీవాల ప్రాణాలను కాపాడారు. మంట లు చెలరేగి పూరి గుడిసెలో ఉన్న గ్యాస్ సిలిండర్ కు మంటలు వ్యాపించడంతో అంటుకొని ఒక్కసారిగా సిలిండర్ పేలడంతో స్థానికులు పరుగులు పెట్టారు త్రుటిలో ప్రాణాపాయం తప్పిందని తెలిపారు. బాధితులు అందించిన వివరాలిలా ఉన్నాయి... వేల్పుల చంద్రయ్య, పోచవ్వ పూరి గుడిసెలో అకస్మాత్తుగా మంటలు వ్యాప్తి చెందాయి, ఇంట్లో ఉన్న గ్యాస్ సిలిండర్‌కు మంటలు వ్యాప్తి చెందడంతో ఒక్కసారిగా పేలి పూరి గుడిసె నుంచి బయటకు వచ్చి పడింది. పెద్ద శబ్ధం రావడంతో గ్రామస్తులంతా కేకలు వేస్తూ పరుగులు పెట్టారు.ఇంట్లో కాలుతున్న పలు వస్తువులను ఆర్పేందుకు ప్రయత్నం చేసినప్పటికీ అప్పటికే కాలిబూడి దయ్యాయి. నగదు రూ.90వేలు డబ్బులతో బంగారు ఆభరణాలతో పాటు 10 ధాన్యం బస్తాలు.దుస్తులు, రేషన్ కార్డు, బ్యాంకు పాసుబుక్కులు,గృహెూపకరణ వస్తువులు కాలిపోయి నిలువ నీడలేని వారయ్యారు.ఈ ప్రమాదంలో సుమారు రూ.2 లక్షలకు పైగా ఆస్తి నష్టం జరిగిందని బాధితులు వేల్పుల చంద్రయ్య పోషవ్వ తెలిపారు. ప్రమాదం జరిగిన విషయాన్ని తెలుసుకున్న స్థానిక తహసీల్దార్ సురేఖ, పోలీస్ అధికారులుబాధితులను పరామర్శించి, దగ్ధమైన ఇంటిని పరిశీలించారు.జరిగిన నష్టంపై వివరాలను సేకరించారు. ప్రభుత్వం నుంచి నష్ట పరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాంను మర్యాదపూర్వకంగా కలిసిన హుస్నాబాద్ జేఏసీ నాయకులు

టైమ్స్ ఆఫ్ వార్త - సిద్దిపేట జిల్లా ప్రతినిధి



గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా తెలంగాణ ఉద్యమ నాయకులు ప్రొఫెసర్ కోదండరాం నియామకం పట్ల సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గ జేఏసీ హర్షం వ్యక్తం చేసింది.ఈ సందర్భంగా హైదరాబాద్ లోని తన నివాసంలో హుస్నాబాద్ నియోజకవర్గస్థాయి జేఏసీ నాయకులు కవ్వ లక్ష్మారెడ్డి, దేగల సారయ్య ప్రొఫెసర్ వీరన్న నాయక్ శనివారం రోజున మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా పలు అంశాలపై చర్చించి హుస్నాబాద్ లో త్వరలో నిర్వహించే గౌరవ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ కి మరియు ప్రొఫెసర్ కోదండ రామ్ కి ఏర్పాటుచేసిన ఆత్మీయ అభినందన సభకు హాజరు కావలసిందిగా కోరగా సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ జేఏసీ నాయకులు డాక్టర్ ఎదులాపురం తిరుపతి, చెప్యల ప్రకాష్ కూరపాటి నాగరాజు, చింతకింది శ్రీనివాస్, పచ్చిమట్ల శ్రీనివాస్ గౌడ్, పోలోజు రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## తంగళ్ళపల్లి జన జాతర.. సమ్మక్క సారలమ్మ టెండర్ తేదీ ఖరారు..

టైమ్స్ ఆఫ్ వార్త - సిద్దిపేట జిల్లా ప్రతినిధి




సమ్మక్క సారలమ్మ జాతర టెండర్ తేదీ ఖరారు. సిద్దిపేట జిల్లా కోహెడ మండలం తంగళ్ళపల్లి గ్రామంలోని గల సమ్మక్క సారలమ్మ జాతర, ఫిబ్రవరి మాసంలో 21,22,23,24, తేదీలలో జాతర ఉన్న సందర్భంగా ఆలయ ఉత్సవ కమిటీ ముఖ్య సమావేశం బుధవారం రోజున నిర్వహించారు.ఈ సందర్భంగా జాతర టెండర్లను జనవరి 31,వ తేదీన కమిటీ సభ్యులు ప్రకటించారు. టెండర్లను శ్రీ వేణుగోపాలస్వామి ఆలయం ఆవరణలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఆసక్తి ఉన్నవారు టెండర్లలో సమయం 9:00 నుండి 11:00 గంటల లోపు హాజరై డిపాజిట్ రూపాయలు 5,000 కమిటీకి చెల్లించి టెండర్ ప్రక్రియలో భాగస్వాములు కావాలని ఉత్సవ కమిటీ సభ్యులు పాము సత్తయ్య, తెలిపారు. దూర ప్రాంతాల వారు 9440508830 చరవాణి నెంబర్ ద్వారా సంప్రదించవలసినదిగా కోరారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
ఆదివారం, 28-01-2024


# నేటి సామాజిక పరిస్థితుల్లో స్వీయ రక్షణ ఎంతో ఆవశ్యకం

**సమస్యలు ఎదురైనప్పుడు ధైర్యంగా నిలబడాలి**

**విద్యార్థినులకు కలెక్టర్ ఉద్బోధ**

**డీ.ఎల్.ఎస్.ఏ ఆధ్వర్యంలో స్వీయ ఆత్మరక్షణపై అవగాహన కార్యక్రమం**





టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ కలెక్టరేట్

ప్రస్తుత సామాజిక పరిస్థితుల్లో బాలికలు, మహిళలందరూ స్వీయ రక్షణ పద్ధతులపై దృష్టి సారించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ఉద్బోధించారు. జీవితం కష్టసుఖాల సమాహారమని, సమస్యలు ఎదురైనప్పుడు కుంగిపోకుండా ధైర్యంగా నిలబడి వాటిని ఎదుర్కోవాలని సూచించారు. ఆత్మస్థైర్యంతో ముందుకు సాగితే ఎలాంటి సమస్యనైనా అధిగమించవచ్చని, పోలీస్, జ్యూడిషరీ వంటి అనేక వ్యవస్థలు మీకు అండగా నిలుస్తాయని అన్నారు. జాతీయ బాలికల దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో శనివారం నిజామాబాద్ నగరంలోని పోలీస్ పరేడ్ మైదానంలో విద్యార్థినులకు స్వీయ ఆత్మ రక్షణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా జడ్జి కె. సునీత, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్, అదనపు కలెక్టర్ చిత్రామిశ్రా తదితరులు విచ్చేశారు. ఈ సందర్భంగా జిల్లా పాలనాధికారి మాట్లాడుతూ.., బాలికలు, మహిళలు శారీరకంగా, మానసికంగా దృఢత్వాన్ని పెంపొందించుకోవాలని, అప్పుడే ఎలాంటి సవాళ్లనైనా ధైర్యంగా ఎదుర్కోగలుగుతారని అన్నారు. మహిళలు, బాలికల రక్షణ కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక చట్టాలు అమలు చేస్తున్నాయని, వాటి పట్ల అవగాహన ఏర్పర్చుకోవాలని హితవు పలికారు. ఏదైనా సంఘటన జరిగితే తమలోతాము కుమిలిపోకుండా తల్లిదండ్రులు, టీచర్ల దృష్టికి తేవాలని సూచించారు. సంబంధిత చట్టాలను అనుసరిస్తూ బాధిత మహిళలు, బాలికలకు న్యాయం జరిపించేందుకు, నిందితులకు శిక్ష పడేలా పోలీస్, న్యాయ వ్యవస్థలు కృషి చేస్తాయని, జిల్లా యంత్రాంగం తోడ్పాటును అందిస్తుందని భరోసా కల్పించారు. బయటకు చెబితే ఏమవుతుందో అనే భయం కారణంగా చాలా మంది అవాంఛనీయ ఘటనల గురించి మిన్నకుండిపోతున్నారని, ఇది ఎంతమాత్రం సరైనది కాదని హితవు పలికారు. ఎవరైనా అనుచితంగా, అమర్యాదకరంగా ప్రవర్తిస్తే, అలాంటి వారిని ధైర్యంగా ఎదుర్కోవాలన్నారు. పాఠశాలల్లో విద్యార్థినులకు గుడ్ టచ్ – బ్యాడ్ టచ్ గురించి అవగాహన కల్పిస్తూ, వారిలో ఆత్మస్థైర్యం పెంపొందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. స్వీయ రక్షణలో భాగంగా ప్రభుత్వ పాఠశాలలు, రెసిడెన్షియల్ విద్యా సంస్థలకు చెందిన బాలికలకు నెల రోజుల పాటు కరాటేలో శిక్షణ ఇవ్వగా, వారు ఈ సందర్భంగా ఆహుతుల ముందు కరాటే విన్యాసాలను అలవోకగా ప్రదర్శిస్తూ తమ ప్రతిభను చాటుకున్నారు. విద్యార్థినులను కలెక్టర్ అభినందిస్తూ, జీవితంలో ధైర్యంగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. బాలికలు, యువతులకు స్వీయ ఆత్మరక్షణ అవసరం అని గుర్తించిన ప్రభుత్వం, ఆయా పాఠశాలల్లో సెల్ఫ్ డిఫెన్స్ శిక్షణ తరగతులను ఏర్పాటు చేసిందని, నెల రోజుల పాటు శిక్షణ ఎంతో ఉపయుక్తంగా నిలుస్తుందని అన్నారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అవగాహన కార్యక్రమాలకు జిల్లా యంత్రాంగం తరపున పూర్తి సహాయ, సహకారాలు అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ కమిషనర్ ఎం. మకరంద్, ట్రైనీ ఐ.పీ.ఎస్ చైతన్య, జిల్లా విద్యాశాఖ అధికారి దుర్గాప్రసాద్, రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యుడు రాజేందర్ రెడ్డి, నిజామాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు దేవిదాస్ చాండక్, జీసీడీఓ లలిత, సంబంధిత శాఖల అధికారులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు అవగాహన




టైమ్స్ అఫ్ వార్త – సదాశివనగర్

ఇన్స్ పైర్ సొసైటీ ఫర్ రూరల్ డెవలప్మెంట్ (ఐ.యస్.ఆర్ డి) స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో సదాశివనగర్ ప్రభుత్వ ఆదర్శ పాఠశాలలో బాలల హక్కులు, బాల్య వివాహాలు, మానవ అక్రమ రవాణ, సామాజిక మాధ్యమల వల్ల ఎదురవుతున్న సమస్యలు, మాదక ద్రవ్యాల వినియోగం  యువత, విద్యార్థులు అంశాల పై అవగాహన కల్పించారు. ముఖ్య అతిథిగా చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ జిల్లా న్యాయ సేవాదికార సంస్థ రమేష్ చంద్ర మాట్లాడుతూ మహిళల రక్షణ చట్టాలు,బాలల హక్కులు,విద్య హక్కు చట్టాలు, గృహ హింస నిరోధక చట్టాలను పోక్సో చట్టం ల గురించి అవగాహన కల్పించారు.ఏ ఎస్సై గంగా సాగర్ సైబర్ నేరాల గురించి బాలికలు సమస్యలను దైర్యంగా ఎదుర్కోవాలని, టోల్ ఫ్రీ నంబర్ లు సైబర్ క్రైమ్ 1930, చైల్డ్ లైన్ 1098, మహిళా హెల్ప్ లైన్ 181 సమస్యల్లో ఉన్నప్పుడు సంప్రదించండి అని తెలిపారు. మండల విద్యాధికారి యూసెఫ్ మాట్లాడుతూ మహిళలను బాలికలను గౌరవిం చాలని గృహ హింస మహిళల పై వేదింపులు జరిగితే సఖి కేంద్రం కు తెలియజేయాలని తెలిపారు. పాఠశాల ప్రిన్సిపాల్ భానుమతి మాట్లాడుతూ లింగ వివక్షత, మత్తు పదార్థాల వినియోగంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ పేదరిక నిర్మూలన కార్యక్రమ అధికారి డిపియమ్ రమేష్ బాబు, ఐ.యస్.ఆర్.డి స్వచ్ఛంద నిర్వాహకులు అమృత రాజేందర్, జిల్లా న్యాయ సేవాదికార సంస్థ ప్రతినిధులు సాయి కృష్ణ, సాయి ప్రణీత్, మానవ అక్రమ రవాణ సిబ్బంది రాజేంద్ర కుమార్, ఏపీఎం రాజా రెడ్డి, , వైస్ ప్రిన్సిపాల్ రాజశేఖర్ రావు, సంస్థ ప్రతినిదులు జంగం మహేష్, అర్ల విఠల్ రావు, రవళి, రమాకాంత్, సంజీవ్,సాయి శ్రద్ధ, సంతోష్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విద్యాసంస్థల్లో నాణ్యమైన భోజనాన్ని అందించాలి

**ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ కు వినతి**

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ



ప్రభుత్వ విద్యా సంస్థల్లో అందించే భోజనంలో నాణ్యతను తనిఖీ చేయాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిజామాబాద్ మున్సిపల్ కమిషనర్ మకరంద్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నగర కార్యదర్శి పోషమైన మహేష్ మాట్లాడుతూ నిజామాబాద్ నగరంలో గల ప్రభుత్వ పాఠశాలలో, కళాశాల హాస్టల్ లో అందించే భోజనంలో సరైన నాణ్యతను పాటించకపోవడం వలన అనేక మంది విద్యార్థులు తరచూ ఆరోగ్య సమస్యలతో సతమతమవుతూ, కొన్ని సందర్భాల్లో సమస్య తీవ్రత వలన ఆసుపత్రి పాలైన సందర్భాలు కూడా ఉన్నాయన్నారు. అయితే ఈ సమస్యలపై సంబంధిత శాఖ అధికారులకు తెలియజేసిన ఫలితం మాత్రం శూన్యంగా ఉందని అన్నారు. అదేవిధంగా సరైన ఆహారాన్ని తీసుకున్నప్పుడే ఒక విద్యార్థి ఆరోగ్యం బాగుండి ఏకాగ్రతతో చదివి ఉన్నత స్థానాలు చేరుకో గలుగుతారన్నారు. కాబట్టి మున్సిపల్ కమిషనర్ స్పందించి ప్రభుత్వ విద్యా సంస్థల్లో పెట్టే భోజనంలో ఎంత నాణ్యత ఉందో తనిఖీ చేయాలని ఈ సందర్భంగా కోరారు. సానుకూలంగా స్పందించిన కమిషనర్ తనిఖీలు నిర్వహించి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని తెలియజేశారని అన్నారు.  ఈ కార్యక్రమంలో నగర ఉపాధ్యక్షుడు వేణు, గణేష్, నగర నాయకులు సాయి తదితరులు పాల్గొన్నారు.

# సొంత గూటికి చేరుకున్న చున్నా పాషా..

**కండువా కప్పిపార్టీ లోకి ఆహ్వానించిన బండి రమేష్**

**నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయండి...**

టైమ్స్ ఆఫ్ వార్త – కూకట్ పల్లి



కూకట్ పల్లి నియోజకవర్గ మూసాపేట్ కు చెందిన చున్నా పాషా సొంతగూటికి మళ్ళీ చేరారు. కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్‌ను మియాపూర్ కాంగ్రెస్ పార్టీ క్యాంప్  కార్యాలయంలో శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. కాంగ్రెస్ ప్రభుత్వం హాయంలో మరింత అభివృద్ధి చెందే విధంగా చూడాలని కాలనీ సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకు వస్తే అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని వారికి బండి రమేష్ హామీ ఇచ్చారు. పార్టీని మరింత బలోపేతం చేయాలని ఈ సందర్భంగా  వారికి వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు ప్రతి పేదవాడికి అందే విధంగా చూడాలని తెలిపారు. మూసాపేట్ కి చెందిన చున్నా పాషా, వహీద్, లక్ష్మి కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి బండి రమేష్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కంటెస్టెడ్ కార్పొరేటర్  గోపిశెట్టి రఘు, నియోజకవర్గ బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, సతీష్ గౌడ్ డివిజన్ ప్రెసిడెంట్, తూము సంతోష్, స్వరూప,ఎల్లేష్, లక్ష్మయ్య,నయీమ్, సచిన్, షకీల్, వెంకటేష్ యాదవ్, ఇర్ఫాన్, అమీర్, కాజా పాషా,మోయిన్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్కేటింగ్ పోటీల్లో సత్తా చాటిన సరూర్ నగర్ స్టేడియం విద్యార్థులు

టైమ్స్ ఆఫ్ వార్త – ఎల్బీనగర్ ప్రతినిధి:




తెలంగాణ రాష్ట్ర రోలర్ స్కేటింగ్ 67వ ఎస్.జి. ఎఫ్ పోటీల్లో సరూర్నగర్ స్టేడియం కు చెందిన విద్యార్థులు తమ సత్తా చాటారు. బౌరంపేట స్కేటింగ్ రింగ్ వేదికగా జరిగిన టోర్నరీ అండర్–19 బాలికల విభాగంలో నల్ల రశ్మిత, బాలుర విభాగంలో మహంతి రెండు స్వర్ణ పథకాలు సాధించారు. అండర్ 14 బాలుర విభాగంలో వినంత్ ఒక వెండి కాస్య పతకం బాలికల విభాగంలో విధిత ఒక స్వర్ణ పథకం సాధించారు. దీంతో ఈ విద్యార్థులందరూ జాతీయస్థాయిలో పోటీలకు అర్హత సాధించడం జరిగింది. ఈ సందర్భంగా సరూర్నగర్ స్టేడియం స్కేటింగ్ కోచ్ యాదయ్య పోటీల్లో పతకాలు సాధించిన విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా క్రీడా పోటీల్లో విద్యార్థులను నిష్ణాతులుగా తీర్చిదిద్దిన కోచ్ యాదయ్యను విద్యార్థుల తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# కుక్కలకు రేబిస్ వ్యాధి నివారణ టీకాలు..

టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ:





బాన్సువాడ రెవెన్యూ డివిజన్ కేంద్రంలోని ప్రాంతీయ పశు వైద్యశాలలో కుక్కలకు శనివారం రేబిస్ వ్యాధి రాకుండా శనివారం 24 పెంపుడు కుక్కలకు టీకాలు వేశారు. ఈ సందర్భంగా కుక్కల పెంపకం దారులకు రేబిస్ వ్యాధి లక్షణాలు ప్రతి సంవత్సరం తప్పకుండా రేబిస్ వ్యాధి నిరోధక టీకాలు వేయించాలని అలాగే ఒకవేళ కుక్క ఇతర కుక్కలను, పశువులను, కార్చిన చొ నీటితో గాయం శుభ్రపరచి, బట్టల సబ్బు, డెటాల్ తో శుభ్రంపర్చి వైద్యులను సంప్రదించి కుక్కగర్చిన ఒకటవ, మూడవ, ఏడవ, 14వ, 28 రోజులలో టీకాలు వేయించుకొని ప్రాణాలను కాపాడుకోవాల్సిందిగా డాక్టర్ రోహిత్ రెడ్డి సూచించారు. అనంతరం డాక్టర్ జైపాల్ సింగ్ బాన్సువాడ మండల పశు వైద్యాధికారి జంతు సంక్షేమ ఉత్సవాల సందర్భంగా పశువులను ప్రేమగా పెంచుకొని వాటికి సరైన షెడ్డు, దాన, గడ్డి, నీరులను అందించాలని, జబ్బు పడిన, వీధిలో తిరిగే ఆవు లు ప్రమాదానికి గురైతే అత్యవసర చికిత్స కొరకు 1962 కు ఫోన్ చేసి సమాచారం అందించాలన్నారు. అలాగే ప్లాస్టిక్ కవర్లు వీధుల్లో పాడవేయవద్దని, వాటిని ఆవులు, గేదెలు, తిని అనేక సమస్యలు ఏర్పడి, కడుపు ఉబ్బి చనిపోతాయని అన్నారు. అలాగే దూడలు చనిపోతే ఆవులు, గేదెలకు, షేపులు  రావడానికి ఆక్సిటోసిన్ హార్మోను వాడరాదని అది నిషేధించడం అయినది అందుకని అది వాడినచో ఆ పాలు తాగిన  పిల్లలు, గర్భిణులకు, అనేక దుష్పరిణామాలు కలుగుతాయి అన్నారు. పశు వైద్య అధికారులు సూచించిన సూచనలు పాటించి జంతు పోషకులు జాగ్రత్తగా మెలగాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో సంధ్యా, విటల్, బాలరాజ్, సాయిలు, తదితరులు, పాల్గొన్నారు.

# స్పోర్ట్స్ కిట్లు అందజేత



టైమ్స్ ఆఫ్ వార్త – మెండోరా/పోచంపాడు

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు కీర్తిశేషులు కంచి రవి మరియు కీర్తిశేషులు తుమ్మనపల్లి శ్రీనివాస్ జ్ఞాపకార్థం మిత్రబృందం విద్యార్థులకు వాలీబాల్ స్పోర్ట్స్ కిట్లు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా యువకులను పాఠశాల సిబ్బంది అభినందించినారు ఈ కార్యక్రమంలో మిత్రులు రామకృష్ణ సందీప్ దేవేందర్ సాయినాథ్ అర్జున్ పాల్గొనడం జరి గింది. ఈ సందర్భంగా యువతను అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు నిజాముద్దీన్ శుభాకాంక్షలు తిరుమల గురువా ఫిజికల్ డైరెక్టర్ భూపతి పాల్గొన్నారు.



రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంకును సిపిఐ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు పానుగంటి పర్వతాలు శనివారం ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలుసుకొని పుష్పగుచ్ఛం అందించడం జరిగింది.

టైమ్స్ ఆఫ్ వార్త – ఎల్బీనగర్ ప్రతినిధి

# రాష్ట్ర సలహాదారు వేం నరేందర్ రెడ్డిని కలసిన కాంగ్రెస్ అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం, బిబ్లాక్ ప్రెసిడెంట్ తూము వేణు

టైమ్స్ ఆఫ్ వార్త – కూకట్ పల్లి



తెలంగాణ రాష్ట్రం  రాష్ట్ర మంత్రి హోదాలో ముఖ్యమంత్రి (ప్రజా వ్యవహారాల) సలహాదారుగా తెలంగాణ ప్రభుత్వం నియమించింది. బాధ్యతలు చేపట్టిన తర్వాత రాష్ట్ర సలహాదారులు వేం నరేందర్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలసిన, కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం,  నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ బి బ్లాక్ ప్రెసిడెంట్ తూము వేణు, బాలాజినగర్ డివిజన్ ప్రెసిడెంట్ కృష్ణా రాజపుత్, అల్లాపూర్ డివిజన్ ప్రెసిడెంట్ నర్సింహా యాదవ్, మర్యాదపూర్వకంగా కలిశారు.

# ఎమ్మెల్సీగా ఎన్నికైన ప్రో. కోదండరాంను శాలువాతో సన్మానించిన టిజేఎస్ నాయకులు

టైమ్స్ ఆఫ్ వార్త – కామారెడ్డి ప్రతినిధి

నూతనంగా గవర్నర్ కోటాలో ఎన్నికైన తెలంగాణ  ఉద్యమ రథసారథి జనసమితి పార్టీ అధినేత ప్రో.కోదండరాంను కామారెడ్డి జిల్లా టి జే ఎస్ అధ్యక్షుడు కుంభాల లక్ష్మణ్ యాదవ్, నిజ్జన రమేష్ ఆధ్వర్యంలో  నాయకులు కార్యదర్శి జడల రజినీకాంత్, జిల్లా నాయకులు పూల్ సింగ్ కోదండరామ్  నివాసం హైదరాబాదులో కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టి జే ఎస్ జిల్లా నాయకులు మధు,  నవీన్ తదితరులు పాల్గొన్నారు.



జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
ఆదివారం,
28-01-2024
4

# చక్కగా చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

**అదనపు కలెక్టర్ పి. యాదిరెడ్డి**

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ కలెక్టరేట్







చక్కగా చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అదనపు కలెక్టర్ పి. యాదిరెడ్డి విద్యార్థినులకు పిలుపునిచ్చారు. జాతీయ బాలికల దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శనివారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో 'బేటీ బచావో – బేటీ పడావో' నినాదంతో నిర్వహించిన కార్యక్రమానికి అదనపు కలెక్టర్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నేటి సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో తమదైన శైలిలో రాణిస్తూ ప్రతిభను చాటుకుంటున్నారన్నారు. ఇదివరకటితో పోలిస్తే పరిస్థితిలో చాలావరకు మార్పు వచ్చిందని, చదువుతో పాటు క్రమ శిక్షణలోనూ బాలికలదే పైచేయిగా నిలుస్తోందన్నారు. ప్రతి ఒక్కరి జీవితంలో విద్యార్థి దశ ఎంతో కీలకమని, చదువుతోనే ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకోవచ్చని హితవు పలికారు. ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని, అంకితభావంతో ఆ దిశగా కృషి చేస్తూ గమ్యానికి చేరుకోవాలని హితబోధ చేశారు. బాలికల పట్ల తల్లిదండ్రులు సైతం వివక్షను ప్రదర్శించకుండా వారిని ఉన్నత విద్యాభ్యాసం దిశగా ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. ప్రైవేట్‌తో పోలిస్తే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా బోధన ఎంతో మెరుగుపడిందని గుర్తు చేశారు. ఒకవిధంగా చెప్పాలంటే ప్రైవేట్ కంటే ప్రభుత్వ పాఠశాలలే కార్పొరేట్ స్థాయిలో విద్యను అందిస్తున్నాయని, ప్రభుత్వ బడులలో చదువుకున్న అనేకమంది ఉన్నత స్థానాల్లో రాణిస్తున్నారన్నారు. నేటి పరిస్థితుల్లో చదువుకున్న ప్రతి ఒక్కరికి ప్రభుత్వ ఉద్యోగాలు లభించడం సాధ్యపడదని, చక్కగా చదువుకుని ప్రతిభను పెంపొందించుకుంటే ప్రైవేట్ రంగంలోనూ నాలుగింతలు ఎక్కువ వేతనంతో కూడిన ఉద్యోగాలు పొందవచ్చని సూచించారు. కాగా, అంగన్వాడీ కేంద్రాల ద్వారా నాణ్యమైన సేవలందేలా పర్యవేక్షణ చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అదేవిధంగా ఐ.సీ.డీ.ఎస్ ద్వారా అమలు చేస్తున్న సేవల గురించి అవగాహనా పెంపొందించుకుని అర్హులైన ప్రతి ఒక్కరూ వాటిని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా బాలికల ప్రాధాన్యతను చాటుతూ విద్యార్థినులు ఆలపించిన గేయాలు అలరింపజేశాయి. పలువురు విద్యార్థినులకు సైకిళ్లతో పాటు వివిధ పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. అంతకుముందు విద్యార్థినులు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ ఎస్. జయరాం, డీడబ్ల్యుఓ రసూల్ బీ, డీ.ఈ.ఓ దుర్గాప్రసాద్, జిల్లా కార్మిక శాఖ అధికారి యోహాన్, మైనారిటీ సంక్షేమ అధికారిణి కృష్ణ వేణి, జిల్లా జనరల్ ఆసుపత్రి సూపరిం టెండెంట్ డాక్టర్ ప్రతిమరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు వేదిక భవనాన్ని ప్రారంభించిన ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి



టైమ్స్ అఫ్ వార్త – చింతకాని

ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క శనివారం చింతకాని మండలం నాగులవంచ గ్రామంలో రూ. 22 లక్షల వ్యయంతో నిర్మించిన రైతు వేదిక భవనాన్ని ప్రారంభోత్సవం చేశారు.

# డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను అధికారులు పరిశీలించాలి

టైమ్స్ ఆఫ్ వార్త – కామారెడ్డి ప్రతినిధి




డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి, ఫోటోలు తీసుకుని వాటికి సంబంధించిన పూర్తి వివరాలు ఈనెల 30లోగా నివేదిక ఇవ్వాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. కామారెడ్డి కలెక్టర్ కార్యాలయం నుంచి శనివారం వీడియో కాన్ఫరెన్స్ లో తహసిల్దార్లు, వివిధ శాఖల ఇంజనీర్లతో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పురోగతిపై సమీక్ష నిర్వహించారు. జిల్లాలోని మండలాల వారీగా మంజూరైన ఇండ్లు, పూర్తయిన, వివిధ దశల్లో ఉన్న ఇండ్లు వివరాలను సేకరించి జిల్లా గృహ నిర్మాణ శాఖ అధికారులకు పూర్తి సమాచారం అందజేయాలని తెలిపారు. ఇంజనీరింగ్ అధికారులు, తహసిల్దార్లు, పంచాయతీ కార్యదర్శుల సహకారంతో క్షేత్రస్థాయిలో పరిశీలించి, ఐడి నెంబర్ల వారిగా గృహాలు ఏ దశలో ఉన్నాయో వాస్తవ వివరాలను సేకరించి నివేదిక రూపంలో పంపాలని కోరారు. ఉపాధి హామీ పథకం కింద ఎల్లారెడ్డి, కామారెడ్డి, జుక్కల్ నియోజక వర్గాల్లో మెటీరియల్ కాంపోనెంట్ కింద ఒక్కొక్క నియోజకవర్గానికి నాలుగు కోట్ల రూపాయలు మంజూరైనట్లు తెలిపారు. బాన్సువాడ నియోజక వర్గంలోని మూడు మండలాలకు రెండు కోట్ల రూపాయల నిధులు మంజూరైనట్లు చెప్పారు. ఈ నిధులతో గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలల్లో, అంగన్వాడి కేంద్రాల్లో మరుగుదొడ్ల నిర్మాణం పనులు చేపట్టాలని తెలిపారు. సిమెంట్ రోడ్లు నిర్మించడం కోసం ఇంజనీరింగ్ అధికారులు ప్రతిపాదనలు తయారు చేయాలని సూచించారు. పనులు నాణ్యతగా చేపట్టి గ్రామాల అభివృద్ధికి పాటుపడాలని చెప్పారు. వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ చంద్రమోహన్, గృహ నిర్మాణ సంస్థ డిప్యూటీ ఇంజనీర్ ప్రసాద్, పంచాయతీ రాజ్ డిప్యూటీ ఇంజనీర్ మురళి, తహసిల్దార్లు, వివిధ శాఖల ఇంజనీర్లు పాల్గొన్నారు.



# డిపెండెంట్‌లను వెంటనే విధుల్లోకి తీసుకోవాలి





టైమ్స్ ఆఫ్ వార్త – మందమర్రి:

సింగరేణి యాజమాన్యం పెండింగ్ లో ఉన్న డిపెండెంట్ లను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసి) బ్రాంచ్ కార్యదర్శి, కార్పొరేట్ చర్చల ప్రతినిధి శైలేంద్ర సత్యనారాయణ డిమాండ్ చేశారు. ఈమేరకు శనివారం సింగరేణి వ్యాప్తంగా యూనియన్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాల్లో భాగంగా ఏరియా జిఎం ఏ మనోహర్ కు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, మెడికల్ ఫిట్నెస్ పూర్తి చేసుకుని, సింగరేణిలో ఉద్యోగంలోకి చేరడానికి వేచి చూస్తున్నా డిపెండెంట్ ఉద్యోగులను వీలైనంత తొందరగా విధుల్లోకి చేర్చుకోవాలని యజమాన్యాన్ని కోరడం జరిగిందని తెలిపారు. గత 3నెలలుగా డిపెండెంట్ ఉద్యోగులను విధుల్లోకి తీసుకోకుండా యాజమాన్యం ఆలస్యం చేస్తుండటంతో వారి కుటుంబాలలో ఆర్థిక ఇబ్బందులు తలెత్తుతున్నాయన్నారు. వెంటనే యాజ మాన్య స్పందించి, తొందరగా డిపెండెంట్ ఉద్యోగులను విధుల్లోకి తీసుకోవాలని కోరారు. అదేవిధంగా జూనియర్ అసిస్టెంట్లుగా ఉత్తీర్ణులైన అభ్యర్థులకు వెంటనే పోస్టింగ్ ఇవ్వాలని, పెండింగ్ లో ఉన్న కార్మికుల సమస్యలను సైతం పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బెల్లంపల్లి బ్రాంచ్ కార్యదర్శి దాగం మల్లేష్, ఆర్కేపి బ్రాంచ్ కార్యదర్శి ఆర్నకొండ ఆంజనేయులు, కేంద్ర కమిటీ సీనియర్ నాయకులు చిప్ప నర్సయ్య, ఏరియా జాయింట్ కార్యదర్శి కంది శ్రీనివాస్, నాయకులు సూరమళ్ళ వినయ్, గాండ్ల సంపత్, దాసరి తిరుపతి గౌడ్, మీనుగు లక్ష్మీనారాయణ, ఓదెలు, గొల్ల శ్రీనివాస్, మేకల సంతు, బానోతు నాగేశ్వరరావు, పంగ చంద్రశేఖర్, ప్రేమ్ లాల్, పొన్నం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# భవిష్యత్ తరాలు చెప్పుకొనేలా అభివృద్ధి..

## గన్నేరువరం మండలంలో గ్రామ గ్రామాన ఘనంగా స్వాగతం పలికిన మహిళలు..

## పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ..

టైమ్స్ ఆఫ్ వార్త – సిద్దిపేట జిల్లా ప్రతినిధి



మానకొండూర్ నియోజకవర్గం గన్నేరువరం మండలంలోని పలు గ్రామాలలో మానకొండూర్ నియోజకవర్గ శాసనసభ్యులు డా.కవ్వంపల్లి సత్యనారాయణ శనివారం రోజున పర్యటించారు.గ్రామ గ్రామాన మహిళలు ఘనంగా శాసనసభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణకు ఘనంగా స్వాగతం పలికారు. చొక్కారావుపల్లి గ్రామం లో సీసీ రోడ్డు పనులకు మరియు నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. గన్నేరువరం మండలం కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నూతన మండల వనరుల కేంద్రం, డైనింగ్ హాల్, సైన్స్ ల్యాబ్ ప్రారంభించారు. సాంబయ్యపల్లి గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి భూమిపూజ చేశారు. మైలారం గ్రామంలో నూతన వి.ఓ మహిళా సమైక్య భవనం ప్రారంభించి అనంతరం ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ప్రజా పాలన అందిస్తుంది కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు రెండు నెరవేర్చాం త్వరలోనే మిగతా హామీలు నెరవేరుస్తా త్వరలోనే మైలారం నుండి గన్నేరువరం వరకు రోడ్డు నిర్మాణం చేపడుతాం గుండ్లపల్లి నుండి పొత్తూరు వరకు గతంలో రోడ్డు మంజూరు అయ్యిందని సంబరాలు చేసుకొని శిలాఫలకాలు వేసుకున్నారు తప్ప నిధులు మంజూరు చేయించలేదని ఎన్నికల కోసం డ్రామాలు ఆడారు. రెండు రోజుల క్రితమే ఆర్అండ్ బి మంత్రి ని కలిసి వారి దృష్టికి తీసుకెళ్ళను అని త్వరలోనే రోడ్డు పనులు ప్రారంభిస్తామని తెలిపారు.మండలంలో అనేక అరాచకాలు కబ్జాలు చేసి పేద ప్రజలను అనేక ఇబ్బందులకు గురి చేశారు త్వరలోనే వారి భరతం పడుతమాని హెచ్చరించారు.అనంతరం గునుకులకొండాపూర్ గ్రామంలో రజక సంఘం భవనానికి భూమి పూజ చేసి అరె సంఘం భవనం ప్రారంభించారు. గుండ్లపల్లి గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో 30లక్షల నిధులతో నిర్మించిన కాంపౌండ్ వాల్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు అధికారులు, కార్యకర్తలు మహిళలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# డైరీని ఆవిష్కరించిన డిఎస్పి జగన్నాథ్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ:



తెలంగాణ ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం డైరీ 2024 ను శనివారం డీఎస్పీ జగన్నాథ్ రెడ్డి తన క్యాంపు కార్యాలయం ఆవరణలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డిఎస్పీ జగన్నాథ్ మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు తీర్చిదిద్దే ఉపాధ్యాయ వృత్తి ఎంతో గొప్పదని , విద్యార్థుల విద్యాభివృద్ధికి నిరంతరం కృషి చేయాలన్నారు. దేశ భవిష్యత్తు విద్యార్థులదే కావున విద్యార్థులు దేశ సేవ చేసే విదంగా తీర్చిదిద్దాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి అయ్యల సంతోష్,మహిళ అధ్యక్షులు మయూరి,సంఘ బాద్యులు నీరడి ఆనంద్ ,గైని శంకర్,అనంత రాజు,మనెమ్మ, తదితరులు, పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లో చేరిన నవీపేట్ మండల నాయకులు

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ



బోధన్ నియోజకవర్గంలోని నవీపేట్ మండలంలోని పలువురు నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ భవన్ లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి అధ్వర్యంలో వారిని పార్టీ కండువాతో ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో మట్టయ్య ఫారం సర్పంచ్ వకలపుడి రాము, అబ్బపుర్ సర్పంచ్ యస్. శ్రీనివాస్, ఉపసర్పంచ్ భూమయ్య వీరితో పాటు నాగరాజు, మాట్టయ్య ఫారం పి. కృష్ణ రావు, శ్రీనివాస్, కృష్ణ తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ మంత్రి, ప్రస్తుత బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డితో కలిసి పార్టీ కోసం పనిచేయాలని, వారితో కలిసి ప్రయనించాలని కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ శ్రీనివాస్ గౌడ్, ఏడపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పులి శ్రీనివాస్ రావు, రెంజల్ మండల అధ్యక్షుడు మోబీన్ ఖాన్, మాజీ వైస్ ఎంపీపీ గోవర్ధన్ రెడ్డి, తాడ్బిలోలి సాయిరెడ్డి పాల్గొన్నారు.

# కామినేని హాస్పిటల్ ఉచిత వైద్య శిబిరం



టైమ్స్ ఆఫ్ వార్త – ఎల్బీనగర్ ప్రతినిధి:

ఏఐటియుసి ఓ బి సి నాయకులు దాసరి ప్రసాద్ ఆధ్వర్యంలో కామినేని హాస్పిటల్ ఫౌండేషన్ వారు పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ రావి నారాయణరెడ్డి కాలనీ పేస్ 3 లో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కాలనీవాసులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగింది. కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ పబ్బతి లక్ష్మణ్, ఏఐటియుసి రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు, మాజీ కౌన్సిలర్ అజ్మీర్ హరి సింగ్ నాయక్, రావి నారాయణరెడ్డి కాలనీ పేస్ 2 సహాయ కార్యదర్శి చిలుకూరి పుల్లయ్య, ధూపం నిరంజన్, ఆవుల సుధాకర్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# తాడ్ కోల్‌లో రెండు ద్విచక్ర వాహనాలు ఢీ.. ఇద్దరికీ తీవ్ర గాయాలు..

టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ:

బాన్సువాడ గ్రామీణ మండలంలోని తాడ్కోల్ బస్టాండ్ వద్ద శనివారం రెండు ద్విచక్ర వాహనాలు అకస్మాత్తుగా ఢీ కొన్నాయి. ఈ ప్రమాదంలో ఇద్దరికీ తీవ్ర గాయాలు కావడంతో స్థానికులు పోలీసులకు సమాచారం అందించడంతో సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు బాధితులను ఆస్పత్రికి తరలించారు. సంఘటన సంబంధించిన పూర్తి వివరాలు తెలియవలసి ఉంది.

# టీఎన్జీవో లో ఎలాంటి భేదాభిప్రాయాలు లేవు



టైమ్స్ ఆఫ్ వార్త – మంచిర్యాల జిల్లా ప్రతినిధి:

జిల్లా టీఎన్జీవో లో ఎలాంటి భేదాప్రయాలు లేవని, అందరం కలిసి ఐక్యమత్యంగా ముందుకు వెళ్తామని టీఎన్జీవో అసంతృప్తి నేతలు తెలిపారు. శనివారం అసంతృప్తిగా కొంతమంది టీఎన్జీవో ప్రాథమిక సభ్యులు జిల్లా అధ్యక్షుడు గడియం శ్రీహరి తో సమావేశంపై, అసంతృప్తికి గల కారణాలను చర్చించారు. చర్చల అనంతరం వారు మాట్లాడుతూ, తమ అందరం ఐక్యంగానే ఉన్నామని, కలిసి ముందుకు వెళ్తామని ప్రకటించారు. జిల్లాలో గడియం శ్రీహరి ప్యానెల్ ఒకటే ఉందని, వారికే తమ మద్దతు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుపతి, మల్లేష్, పోచన్న, కుమార్, జమీర్, సంజీత్, అంజయ్య, రామ్‌కుమార్, సందీప్, సుధాకర్ పాల్గొన్నారు.





### కొత్తబాదిలో దర్జాగా వైన్ షాప్ తలపించే విధంగా బెల్ట్ షాప్.. !

# మామూళ్ల మత్తులో ఎక్సైజ్ శాఖ..!

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



రేవంత్ రెడ్డి సర్కార్ తెలంగాణ రాష్ట్రంలో గంజాయి పై ఉక్కు పాదం వేయాలంటూ అధికారులకు ఆదేశాలు జారీ చేసినప్పటికీ కొంతమంది ఎక్స్చేంజ్ శాఖ పోలీస్ శాఖల అండదండలతో విచ్చలవిడిగా మత్తు పదార్థాలు అమ్ముతూ యువతను ప్రభావితం చేస్తున్నాయి. మత్తులో చిత్తు అవుతున్న యువత ప్రస్తుతం ప్రతి గల్లీ గల్లీకి వెలిసిన బెల్ట్ షాపుల వల్ల మద్యానికి బానిసై గ్రామీణ ప్రాంతాల్లో ప్రశాంతతకు భంగం కలిగిస్తున్నారు. బాన్సువాడ గ్రామీణ మండలం కొత్తవాది గ్రామంలో రెండు బెల్ట్ షాపులు వైన్ షాపులను తలదన్ని విధంగా ఏర్పాటు చేసుకొని దర్జాగా మద్యం అమ్మకాలు కొనసాగిస్తుంటే ఎక్సైజ్ శాఖ మామూళ్ల మత్తులో మునిగి తేలుతుంది. బాన్సువాడ హైదరాబాద్ ప్రధాన రహదారి పక్కన గల ఈ కొత్తబాదిలో కొన్నేళ్లు గత ప్రభుత్వ పాలకుల అండదండలతో ఒక వ్యక్తి బెల్ట్ షాపులు నిర్వహిస్తున్నారు. బాన్సువాడ పట్టణానికి ఎక్సైజ్ శాఖ కార్యాలయానికి కేవలం 10 కిలోమీటర్ల దూరంలో ప్రధాన రహదారి పక్కన గల ఈ గ్రామంలో రెండు బెల్ట్ షాపులు విచ్చలవిడిగా కొనసాగుతూ యువత ప్రాణాలతో చెలగాటమాడుతున్నాయి. కొంత డబ్బులు గ్రామానికి ఇచ్చి దర్జాగా బెల్ట్ షాపులు కొనసాగిస్తున్నారు. ఇప్పటికే యువత మత్తుకు బానిసై తమ నిండు జీవితాలను బలి చేసుకుంటుంటే గ్రామీణ ప్రాంతంలో విచ్చలవిడిగా బెల్ట్ షాపులు కొనసాగడం ఎంతవరకు సమంజసం అంటూ విద్యార్థుల తల్లిదండ్రులు ప్రభుత్వ తీరుపై మండిపడుతున్నారు. అందుబాటులో అర్ధరాత్రి కూడా మద్యం దొరకడంతో ముఖ్యంగా యువత మద్యానికి బానిసై తమ నిండు జీవితాలను బలి చేసుకుంటున్నారు. కానీ మద్యం వ్యాపారస్తులు మాత్రం బెల్ట్ షాపుల వల్ల కోట్లు దండుకుంటున్నారు. ఇప్పటికైనా ఎక్సైజ్ శాఖ అధికారులు మత్తు వదిలి బెల్ట్ షాపులపై కూడా జరిపిస్తారా లేదా అనేది వేచి చూద్దాం.

## జిల్లా స్థాయి హ్యాండ్ బాల్ క్రీడాకారుల ఎంపికలు పూర్తి

### రాష్ట్ర స్థాయికి ఎంపికైన సభ్యుల జాబితా ఖరారు

టైమ్స్ అఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

నిజామాబాద్ జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి బాల బాలికల ఎంపికల ప్రక్రియ పూర్తయింది. నిజామాబాద్ జిల్లా హాండ్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ యాసిన్ తరాడియ ఆధ్వర్యంలో స్థానిక పాత కలెక్టరేట్ గ్రౌండ్లో ఈ ఎంపికలు నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన క్రీడాకారులను జట్లుగా విభజించి పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను ఎంపిక చేశారు. ఎంపికైన జిల్లా క్రీడాకారులు ఈనెల 28న హైదరాబాదులోని లాల్ బహదూర్ స్టేడియంలో నిర్వహించనున్న సబ్ జూనియర్ నేషనల్ ఎంపికల ప్రక్రియ జరుగుతుందని ప్రధాన కార్యదర్శి యాసీన్ తెలిపారు. ఎంపికైన వారిలో బాలుర విభాగంలో అబ్దుల్ మల్లిక్ ఆఫన్, మహేందర్ సింగ్, సుమిత్ శర్మ, మహమ్మద్ రహాన్, అబ్దుల్ ఖతిబ్, స్టాండ్ బై లుగా విరాజ్ సింగ్, మహమ్మద్ అనాజ్ ఉన్నారు. అదేవిధంగా బాలికల విభాగంలో శ్రీ వేధా, మహతి, నందిని సింగ్, హన్సిక, మన్విత, స్టాండ్ బై లుగా సహస్ర, శరన్య ఉన్నారు.



## ఎన్‌జిఎస్‌లో ఘనంగా ఇంట్రామ్యూరల్స్

### ఉత్సాహంగా పాల్గొన్న క్రీడాకారులు

### ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించిన చైర్మన్ క్యాతం సంతోష్ కుమార్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్





నిజామాబాద్ నగరంలోని నవ్యభారతి గ్లోబల్ పాఠశాలలో అంతర్గత క్రీడా పోటీలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల విద్యార్థులను నాలుగు గ్రూపులుగా విభజించారు. ఆ గ్రూపులకు అమెజాన్, నైల్, టీ గ్రీస్, తేమ్స్ నామకరణం చేశారు. నర్సరీ నుంచి 3వ తరగతి వరకు, 4వ తరగతి నుంచి 10వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు క్రీడా పోటీలను నిర్వహించారు. నర్సరీ నుంచి 3వ తరగతి వారికి రిక్రియేషన్ గేమ్స్, రన్స్ నిర్వహించారు. అదేవిధంగా 4వ తరగతి నుంచి 10వ తరగతి వరకు క్రీడాకారులకు 60 మీటర్స్ 100, 200, 4 %ఇ%100 రిలే పరుగు పందెం పోటీలు, వాలీబాల్, ఖో ఖో, కబడ్డీ క్రీడలు నిర్వహించారు. ప్రారంభ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాఠశాల చైర్మన్ క్యాతం సంతోష్ కుమార్, పాఠశాల ప్రిన్సిపల్ శ్రీదేవి హాజరై క్రీడాకారులు ప్రదర్శించిన మార్చ్ పాస్ట్ గౌరవ వందనాన్ని లాంఛనంగా స్వీకరించారు. అనంతరం క్రీడాజ్యోతిని వెలిగించి క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం కల్చరల్ పోటీలతో పాటు పాఠశాల క్రీడా దినోత్సవం నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. తమ పాఠశాల విద్యార్థులు జిల్లాస్థాయి, రాష్ట్ర స్థాయి, జాతీయ స్థాయి అథ్లెటిక్స్, హ్యాండ్ బాల్, కబడ్డీ, వాలీబాల్ క్రీడలలో రాణిస్తున్నారని అన్నారు. తమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు శిక్షణ ఇచ్చి ఉత్తమ క్రీడాకారులుగా తీర్చిదిద్దుతున్న వ్యాయామ ఉపాధ్యాయులను ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులకు సైతం క్రీడలు నిరహించారు. ఇందులో భాగంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు వీక్షకులను అలరించాయి. ఈ సందర్భంగా క్రీడా పోటీల్లో విజయం సాధించిన క్రీడాకారులకు మెడల్స్, మెమొంటోలను అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఆర్ లత, వైస్ ప్రిన్సిపాల్ సరిత, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత బస్సు ప్రయాణికులకు యాదగిరిగుట్ట కొండపై రైలింగ్ సౌకర్యం కల్పించాలి

### మహాలక్ష్మి పథకం అమలుపై అధికారులతో సమావేశం

### టిఆర్‌టిసి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పురుషోత్తం

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలతో రాష్ట్రవ్యాప్తంగా అమలవుతున్న మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, సౌకర్యాల కల్పన అదేవిధంగా మహాలక్ష్మి పథకం అమలుపై సంబంధిత అధికారులతో తెలంగాణ ఆర్టీసీ హైదరాబాద్ జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఏ.పురుషోత్తం సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. శ్రీ లక్ష్మీనరసింహస్వామి దర్శనం అనంతరం యాదగిరిగుట్ట డిపోలో ఉమ్మడి నల్గొండ జిల్లా డిప్యూటీ జనరల్ మేనేజర్ శ్రీమతి మాధవి తో పాటు యాదగిరిగుట్ట ఆర్టీసీ డిపో మేనేజర్ బి శ్రీనివాస్ ఇతర డిపోల అధికారులతో సమీక్ష సమావేశం శనివారం నిర్వహించారు. శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయం ఈ వోతో సమావేశమయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు కల్పిస్తున్న ఉచిత బస్సు ప్రయాణంతో స్వామి వారిని దర్శించుకునేందుకు కొండపైకి వస్తున్న భక్తుల సౌకర్యార్థం బస్టాండ్ సౌకర్యం ఏర్పాటు చేయడంతో పాటు అక్కడ క్యూ లైన్ ద్వారా బస్సులలో ఎక్కే విధంగా రైలింగ్ సౌకర్యం కల్పించాలని ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కోరారు. అనంతరం యాదగిరిగుట్ట డిపో సందర్శించి అన్ని విభాగాలను తనిఖీ చేశారు. ఉద్యోగస్తులను కలిసి అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా ఆర్టీసీ బస్టాండ్ ను పరిశీలించి ప్రయాణికులు పొందుతున్న సౌకర్యాలను అధికారులతో అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ఆశయాలను పక్కన అమలు చేయాలని కోరారు.



## పల్నాటి యాదయ్యకు సిపిఐ నాయకుల పరామర్శ

టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:



సిపిఐ పార్టీ మహేశ్వరం మండల కార్యదర్శి పల్నాటి యాదయ్య మాతృమూర్తి శనివారం స్వర్గస్తులయ్యారు. విషయం తెలుసుకున్న సిపిఐ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందోజు రవీంద్ర చారి, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు పానుగంటి పర్వతాలు, సిపిఐ మహేశ్వరం నియోజకవర్గం కన్వీనర్ దత్తు నాయక్, దేవేందర్ గౌడ్,బ్రహ్మచారి, పల్నాటి యాదయ్య నివాసానికి చేరుకొని ఆయన తల్లి మృతదేహానికి ఘనంగా నివాళులర్పించి పల్నాటి యాదయ్యకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## ఎలక్ట్రిషన్ల సంఘం బలోపేతానికి కృషి చేయాలి

టైమ్స్ ఆఫ్ వార్త - మందమర్రి:



ఎలక్ట్రిషన్లందరూ ఐక్యమత్యంతో సంఘం బలోపేతానికి కృషి చేయాలని ఎలక్ట్రిషన్ కమిటీ పట్టణ అధ్యక్షుడు ఎండి అజీజుర్ రహ్మాన్ పిలుపునిచ్చారు. పట్టణ ఎలక్ట్రిషన్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో శనివారం ఎలక్ట్రిషన్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా థామస్ ఆల్వా ఎడిసన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం సొసైటీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నేడు ప్రపంచం విద్యుత్ దీప కాంతులతో, పగలు రేయి అనే బేధం లేకుండా, అన్ని పనులు చక్కగా చేసుకునేందుకు కారణం ఎడిసన్ అని తెలిపారు. విద్యుత్ బల్బును కనిపెట్టిన థామస్ ఆల్వా ఎడిసన్ బల్బును ఆవిష్కరించిన రోజును ఎలక్ట్రిషన్ దినోత్సవంగా ఎలక్ట్రిషన్లందరూ పండుగలాగా నిర్వహించుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ కార్యదర్శి పిల్లి మల్లేష్, కోశాధికారి మడ్డి వేణుగోపాల్ గౌడ్, సభ్యులు కుమార్, వై సురేష్, కే వాసు, ఎండి మొయినూర్ రెహమాన్, జి శేఖర్, రవీందర్, మధుకర్, అనిల్, లక్ష్మణ్, రబ్బానీ, హైమద్, శివప్రసాద్, సయ్యద్ జమీల్, మల్లేష్, సందీప్, ఎండి సమీర్ తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్‌కు మతిస్థిమితం సరిగ్గా లేదు

టైమ్స్ ఆఫ్ వార్త - మంచిర్యాల జిల్లా ప్రతినిధి:



అధికారం కోల్పోవడంతో కేటీఆర్ కు మతిస్థిమితం కోల్పోయాడని, అందుకే కోదండరాంను ఇలా ఎమ్మెల్సీ చేస్తారంటూ పిచ్చి పిచ్చిగా మాట్లాడుతున్నాడని తెలంగాణ జన సమితి రాష్ట్ర, జిల్లా కమిటీ నాయకులు ఆరోపించారు. శనివారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, కోదండరాంపై కేటీఆర్ వ్యాఖ్యలకు తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీ, తెలంగాణ జేఏసీ చైర్మన్ కోదండరాం పుణ్యామా అని బిఆర్ఎస్ నేతలు 9 సంవత్సరాలు అధికారం అనుభవిస్తూ, అధికారాన్ని అడ్డం పెట్టుకొని రాష్ట్రంలో ఎన్నో మోసాలు చేశారని గుర్తు చేశారు. ప్రాజెక్టుల పేరు మీద లక్షల కోట్ల అప్పులు చేసి, రాష్ట్ర ఖజానాను తమ జేబులో నింపుకున్నారని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఎంతోమంది విద్యార్థి, నిరుద్యోగులను మోసం చేసి, దోపిడీకి పాల్పడిన ఘన చరిత్ర బిఆర్ఎస్ పార్టీదని, నేడు వారు ఓటమి గురైన విషయాన్ని మర్చిపోయి మాట్లాడుతున్నారని తెలిపారు. నీళ్లు, నిధులు, నియామకాల కోసం తెలంగాణ ఉద్యమంలో ప్రత్యేక రాష్ట్ర సాధనకు కీలక పాత్ర పోషించి, నీతి నిజాయితీగా నిలబడిన వ్యక్తిని ప్రజాస్వామ్య బద్ధంగా ఎమ్మెల్సీగా గౌరవించిన కాంగ్రెస్ పార్టీని అభినందించాల్సింది పోయి కేటీఆర్ పిచ్చిపిచ్చిగా మాట్లాడడం తగదని, అటువంటి మాటలు మానుకోవాలని హితవు పలికారు. ఎవరి చరిత్ర ఏమిటో ప్రజలకు తెలుసు అని అన్నారు. ఎమ్మెల్సీగా ప్రొఫెసర్ కోదండరాంను నామినేట్ చేసిన కాంగ్రెస్ పార్టీకి, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, రాష్ట్ర మంత్రివర్గానికి టిజేఎస్ రాష్ట్ర, జిల్లా కమిటీ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీజేఎస్ రాష్ట్ర ఆర్గనైజేషన్ కార్యదర్శి బి బాబన్న, జిల్లా అధ్యక్షుడు రామచందర్ రెడ్డి, విద్యార్థి, యువజన సమితి జిల్లా అధ్యక్షులు బచ్చలి ప్రవీణ్ కుమార్, సిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## హాస్టల్ విద్యార్థులకు మెస్ చార్జీలు పెంచాలి




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

హాస్టల్ విద్యార్థులకు మెస్ చార్జీలు పెంచాలని పి.డి.ఎస్.యూ నగర సహాయ కార్యదర్శి వంశీ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పి.డి.ఎస్.యూ హాస్టల్ కమిటీ ఆధ్వర్యంలో హాస్టల్ ముందు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి వంశీ మాట్లాడుతూ పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలు వెంటనే పెంచాలని, హాస్టల్స్ కి పక్క భవనాలు నిర్మించాలని,పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్లు వెంటనే విడుదల చేయాలని,రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి 30% నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యూ హాస్టల్ కమిటీ నాయకులు విజయ్,సతీష్,విష్ణు,విజయ్ తదితరులు పాల్గొన్నారు.



జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
ఆదివారం,
28-01-2024


# మున్సిపల్ కార్మికులకు కనీసవేతనాలు అమలు చేయాలి

**ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. సుధాకర్**



టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ

మున్సిపల్ కార్మికుల కనీస వేతనాలు అమలు చేయాలని ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం సుధాకర్ మున్సిపల్ కమిషనర్ ను కోరారు.తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ముద్రించిన క్యాలెండర్ ను నిజామాబాద్ మున్సిపల్ కమిషనర్ మంద మకరంద్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధానకార్యదర్శి ఎం. సుధాకర్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో 13 మున్సిపల్ కార్పొరేషన్లు, 128 మున్సిపాలిటీలలో సుమారు 60 వేల మంది కార్మికులు శానిటేషన్ మరియు ఇతర పనులు చేస్తున్నారన్నారు. వీరికి ఇప్పటికీ కనీస వేతనాలు అమలు కావడం లేదని, తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. పాలకులు మున్సిపల్ కార్మికులను సత్కరిస్తూ, శాలువాలు కప్పి పొగడ్తల్లో ముంచెత్తుతున్నారే తప్ప, వారికి తగిన విధంగా జీతాలు పెంచలేదని ఆరోపించారు. ఏపీలో మున్సిపల్ కార్మికులకు నెలకు రూ. 21000లు, ఇతర అలివేన్సులతో ఐదు వేలు మొత్తం కలిపి రూ.26,000/- చెల్లిస్తుంటే మన రాష్ట్రంలో మాత్రం కేవలం రూ.15600/- మాత్రమే చెల్లిస్తున్నారన్నారు.కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ కార్మికులను రెగ్యులర్ చేయాలని, ఎన్.ఎం.ఆర్ కార్మికులకు పేస్కేల్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. పర్మినెంట్ వర్కర్లకు ఇస్తున్న సౌకర్యాలను కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ కార్మికులకు కూడా కల్పించాలన్నారు. మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం యూనియన్ ఆధ్వర్యంలో పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాయకులు కే. రాజేశ్వర్, టి. గోవర్ధన్, జీ. శివకుమార్ నాయకులు కిరణ్, శంకర్, శశికళ, రజిని, సుజాత, రవి కుమార్, శాంతి కుమార్, ప్రశాంత్, నవీన్ కుమార్, పార్వతి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సైకాలజిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో డైరీ ఆవిష్కరణ



టైమ్స్ ఆఫ్ వార్త – ఎడపల్లి

నిజామాబాద్ జిల్లా తెలంగాణ సైకాలజిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 2024 సంవత్సర డైరీ ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఖిల్లా ప్రాంతంలోని కార్యాలయంలో జిల్లా ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ రఘురాజ్ చేతుల మీదుగా టిపిఎ దైనందిని ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా డిఐఓ రఘురాజ్ మాట్లాడుతూ...ఇంటర్ పరీక్షలు సమీపిస్తున్నాయి కావున విద్యార్థులు పరీక్షల సమయంలో ఆందోళనకు గురికాకుండా ఉ ఒడడానికి తెలంగాణ సైకాలజిస్ట్ అసోసియేషన్ తరపున మోటివేషన్ క్లాసులు నిర్వహించాలని కోరారు. అనంతరం టిపిఎ నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ వడియాల ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూ... విద్యార్థులకు వారు ఏ విధంగా పరీక్షలకు ప్రిపేర్ కావాలి,వారు ఏ విధంగా పాజిటివ్ మైండ్ సెట్ తో ఉండాలో మోటివేషనల్ క్లాసులు చేపట్టి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో టిపిఎ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ వంగ శ్రీహరి, జిల్లా కార్యదర్శి సాయికుమార్ , వైస్ ప్రెసిడెంట్ రమేష్ బాబు, సంయుక్త కార్యదర్శి డాక్టర్ రవీందర్, కోశాధికారి నరేందర్, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## కేకే 5 గని రహదారికి ప్రారంభమైన మరమ్మతులు

**తీరనున్న కార్మికుల ఇబ్బందులు**



టైమ్స్ అఫ్ వార్త, మందమర్రి:-

ఏరియాలోని కేకే 5 గని కి వెళ్లే రహదారి పాడై పోవడంతో విధులకు హాజరయ్యే కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడసాగారు. ముఖ్యంగా వర్షాకాలంలో కార్మికులు పడ్డ అవస్థలు వర్ణనాతీతం. రహదారికి మరమ్మతులు చేయాలని ఎన్నిసార్లు విన్నవించుకున్న కేవలం తాత్కాలిక మరమ్మతులు మాత్రమే నిర్వహించారు. తాత్కాలికంగా మరమ్మతులు నిర్వహించడంతో రహదారి మరింత ప్రమాదకరంగా మారిందే తప్ప, సమస్య పరిష్కారం కాలేదు. ఆ రహదారిపై ఎంతోమంది కార్మికులు జారిపడి, గాయాల పాలైన సంఘటనలు సైతం కలవు. రోడ్డుకు మరమ్మతులు చేయాల్సిందిగా గతంలో అనేకసార్లు పత్రికల్లో కథనాలు రావడం, కార్మిక సంఘాలు ఆందోళన చేయడం జరిగింది. ఎట్టకేలకు శనివారం సింగరేణి ఏరియా యజమాన్యం గనికి వెళ్లే రోడ్డుకు మరమ్మతు పనులను సింగరేణి సివిల్ ఎస్సీ జయప్రకాష్, సూపర్వైజర్ రామ్ వెంకటేశ్వర్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల్లో గెలుపొందిన ఏఐటీయూసి గని ఫిట్ కార్యదర్శి గాండ్ల సంపత్ మాట్లాడుతూ, గనికి వచ్చే రహదారిని కి మరమ్మతు చేయాలని గుర్తింపు సంఘంగా ఏఐటీయూసి నాయకులు ఏరియా జిఎం ఏ మనోహర్ దృష్టికి తీసుకువెళ్లడంతో స్పందించిన జిఎం ఏరియా సివిల్ అధికారులకు మరమ్మత్తు చేపట్టాలని ఆదేశించడం జరిగిందని తెలిపారు. సమస్యపై సకాలంలో స్పందించి, రోడ్డు పనులు ప్రారంభించినందుకు ఏరియా జిఎం ఏ మనోహర్ కు, సివిల్ అధికారులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. నిరంతరం కార్మిక సమస్యల సాధన తోపాటు హక్కుల ధ్యేయంగా, గుర్తింపు సంఘంగా బాధ్యతాయుతంగా పనిచేస్తామన్నారు. అంతకు ముందు రోడ్డు మరమత్తు పనులను గని మేనేజర్ భూశంకరయ్య, గని సంక్షేమ అధికారి మాస్కుల కార్తీక్ లు పరిశీలించారు.

## కేజీబీవీలో నాన్ టీచింగ్ వర్కర్స్ డిమాండ్లతో కూడిన క్యాలెండర్ ఆవిష్కరణ



టైమ్స్ ఆఫ్ వార్త – ఎడపల్లి

ఎడపల్లి కేజీబీవీలో శనివారం ప్రగతిశీల కేజీబీవీ నాన్ టీచింగ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నాన్ టీచింగ్, వర్కర్స్ డిమాండ్లతో కూడిన క్యాలెండర్ ను ఆవిష్కరించారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ...కేజీబీవీల్లో పనిచేస్తున్న నాన్ టీచింగ్ వర్కర్స్ కు ఇప్పటికీ కనీస వేతనాలు అమలు కావడం లేదన్నారు.తమకు పీఎఫ్, ఈఎస్ఐ లాంటి ఆరోగ్య,ఉద్యోగ భద్రత లేదన్నారు.కనీస వేతనాలు అమలు కాక,శ్రమదోపిడికి గురవుతున్నామన్నారు.కాంటాక్ట్, ఔట్ సోర్సింగ్ కార్మికులకు వేతనాలు పెంచుతూ ప్రభుత్వం ఇచ్చిన జీవో నెం.60 కూడా అమలు కావడం లేదని పని భారం పెరిగినా ఖాళీలు భర్తీ చేయడం లేదన్నారు. ఇంటర్ కాలేజీలుగా అప్ గ్రేడ్ ఐన కేజీబీవీల్లో పనిభారం మరింత తీవ్రంగా ఉందన్నారు. కనీస వేతనాల చట్టాన్ని అమలు చేయాలని, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. కేజీబీవీల్లో పనిచేసిన సిబ్బందికి ప్రభుత్వ ఉద్యోగాల్లో సర్వీస్ వెయిటేజీ ఇవ్వాలన్నారుకోరారు. ఎక్స్పీరియన్స్ సర్టిఫికెట్లు ఇవ్వాలని, కాలేజీలుగా అప్ గ్రేడ్ అయిన కేజీబీవీల్లో కుక్, స్వీపర్, అటెండర్, స్కావేంజర్ పోస్టులను భర్తీ చేయాలన్నారు. కంప్యూటర్, ఒకేషనల్ ట్రైనర్లకు ఫుల్ టైం వేతనాలు,ఏఎన్ఎంల నైట్ డ్యూటీలను 03 రోజుల నుండి ఒక రోజుకు తగ్గించాలని, పదవీ విరమణ చేసిన వారికి గ్రాట్యుటీ చెల్లించాలన్నారు. చనిపోయిన వారి కుటుంబానికి 10లక్షల రూపాయల ఎక్స్ గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు.కార్మికుల డిమాండ్లను తుంగలో తొక్కిన కేసీఆర్ సర్కారుకు గద్దె దింపామని,రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేనిచో పై డిమాండ్ల సాధన కోసం యూనియన్ నాయకత్వంలో పోరాడుతామన్నారు.ఈ కార్యక్రమంలో కేజీబీవీ సిబ్బంది రాజమణి, నసీమా, ఉజ్మా, దేవిక, మీరజ్, లక్ష్మీ, సునీత, రుక్మిణి, విజయలక్ష్మి, అరీఫా,మహమ్మది,తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ యూనివర్సిటీ అభివృద్ధికి రూ.200 కోట్లు కేటాయించాలి




టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ

తెలంగాణ యూనివర్సిటీ అభివృద్ధికి రాష్ట్ర బడ్జెట్ లో రూ.200 కోట్ల నిధులను కేటాయించాలని పి.డి.ఎస్.యూ యూనివర్సిటీ నాయకులు మోహిత్,రవీందర్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ ఓల్డ్ బాయ్స్ హాస్టల్ లో పి.డి.ఎస్.యూ యూనివర్సిటీ కమిటీ నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలంగాణ యూనివర్సిటీ లో విద్యార్థినిలకు హాస్టల్ లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని, యూనివర్సిటీలో ఆడిటోరియం,నూతన హాస్టల్స్ నిర్మించాలని,స్పోర్ట్స్ కోసం మినీ స్టేడియం నిర్మించి ప్రత్యేక బడ్జెట్ ను కేటాయించాలని, వచ్చే విద్యా సంవత్సరం నుంచి ఇంజనీరింగ్ కోర్సులు పెట్టాలని, ఖాళీగా ఉన్న ప్రొఫెసర్ పోస్టులు భర్తీ చేయాలని, రెండవ కేటగిరి లో పి హెచ్ డి నోటిఫికేషన్ విడుదల చేయాలని, తెలంగాణ యూనివర్సిటీ అభివృద్ధికి రాష్ట్ర బడ్జెట్ లో రూ.200 కోట్లను కేటాయించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ పి.డి.ఎస్.యూ నాయకులు అక్షయ్, ఆకాష్, హన్మాండ్లు, శివసాయి,సాయి ప్రకాష్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిలో రికార్డులను పరిశీలించిన వైద్యాధికారులు



టైమ్స్ ఆఫ్ వార్త–బోధన్

బోధన్ ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిని శనివారం కాయకల్ప వైద్యాధికారుల బృందం పరిశీలించారు. ఆసుపత్రిలోని పరిస్థితులను,పరిసరాలతో పాటు రికార్డులను పరిశీలించారు.ఆసుపత్రిలోని వివిధ వార్డులను పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలోని పరిస్థితులు రికార్డుల నిర్వహణ రోగులకు అందుతున్న వైద్య సేవలు తదితర అంశాలను పరిశీలించామన్నారు.ఆసుపత్రి భవనం పాతది కావడంతో కొంత ఇబ్బందికరంగా ఉన్న ఆసుపత్రిలోని పరిస్థితులు మెరుగ్గానే ఉన్నాయని అన్నారు.ఈ కార్య క్రమంలో కాయకల్ప బృందం వైద్య అధికారులు గజ్వేల్ ఆసుపత్రి వైద్యాధికారులు డా. సాయికిరణ్,రాము,ఇంచార్జ్ సూపరెంటెంట్ డా.రాహుల్,ఆర్ఎంఓ డాక్టర్ రహీం,పలువురు వైద్యాధికారులు ఉన్నారు.

## ఎలక్ట్రీషన్ డే లి ఎలక్ట్రీషన్లు చీకటి సమయాలలో వెలుగుల శక్తిని పునర్ధరించే సూపర్ హీరోలు

**విద్యుత్ శక్తి కనిపించకపోవచ్చు గాని ఎలక్ట్రీషన్లు దానికి జీవం పోస్తారు**

**ఎలక్ట్రీషన్ విద్యుత్ శక్తి యుక్తులను నిశ్శబ్దంగా కంట్రోల్ చేసే ఒక డ్రైవర్ లాంటివారు ఎలక్ట్రీషన్ అన్న సలాం**



టైమ్స్ ఆఫ్ వార్త – జిల్లా ప్రతినిధి

తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో ఘనంగా ఎలక్ట్రీషన్ డే జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ఎలక్ట్రీషన్ టెక్నీషియన్ యూనియన్ అధ్యక్షులు కటకం వెంకటేశ్వర్లు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎలక్ట్రీషన్లు చాలి చాలని జీవితాలను అనుభవిస్తూ తన ఇల్లు పిల్లలను వదిలి నిత్యం ప్రజల ఇళ్లలోనే పనిచేస్తూ వారి ఇండ్లలో వెలుగులు నింపుతూ ఆనందపడేవాడే ఎలక్ట్రీషన్ కాబట్టి ఇప్పుడు కొత్తగా వచ్చిన కాంగ్రెస్ గవర్నమెంట్ మమ్ములను గుర్తించి షాపులు పెట్టుకోవడానికి లోన్లు ఇచ్చి ఆదుకోవాలని ప్రజలందరూ ఇండ్లలో వెలుగులు నింపే మాకు మా జీవితంలో కూడా వెలుగులు నింపాలని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామ్యూల్ గారిని ఈ రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకవెళ్లి మా కుటుంబాలకు న్యాయం చేస్తారని ఆశిస్తున్నాం అదేవిధంగా ఈ కార్యక్రమంలో సీనియర్ మెకానిక్ కటకం అశోక్, తుంగతుర్తి టౌన్ అధ్యక్షులు మదూరి ప్రవీణ్, మరియు అంబటి బుచ్చయ్య, కటకం బ్రహ్మాచారి, కటకం వెంకన్న, తాటిపాముల ఉపేంద్ర చారి, కటకం రవి,మల్లెపాక సుధాకర్, ఇస్లావత్ రవి,షేక్ యాకుబ్, గుణగంటి రమేష్, కటకం యువరాజ్, నారాయణదాసు నరసయ్య, నరాల సురేష్ రెడ్డి, చిత్తలూరి వరుణ్, కేశగాని అంజయ్య, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎలక్ట్రీషన్ సభ్యులకు లేబర్ కార్డ్స్ పంచడం జరిగింది.

## తోటి జర్నలిస్టు మిత్రున్ని స్మరించుకోవడం ప్రశంసనీయం

**రాష్ట్ర బార్ కౌన్సిల్ నెంబర్, రాష్ట్ర బాస్కెట్బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు మంథని రాజేందర్ రెడ్డి**



టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ

గత మూడు దశాబ్దాల క్రితం ప్రమాదవశాత్తు మరణించిన తోటి జర్నలిస్టు మిత్రుని స్మరించు కుంటూ ప్రతి సంవత్సరం ఈ విధంగా క్రీడా పోటీలు నిర్వహించడం ప్రశంసనీయమని తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యుడు, తెలంగాణ రాష్ట్ర బాస్కెట్బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు మంథని రాజేందర్ రెడ్డి అన్నారు.జర్నలిస్టు మల్లెపూల నరేంద్ర మెమోరియల్ కమిటీ చైర్మన్ డి. సాయిలు, కొకన్వీనర్ మల్లెపూల నరసయ్య ఆధ్వర్యంలో స్థానిక పోలీస్ పరేడ్ గ్రౌండ్లో నిర్వహించిన 33వ మల్లెపూల నరేంద్ర స్మారక క్రికెట్ టోర్నీ ప్రారంభోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజ రయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోటీ ప్రపంచంలో ప్రతి వృత్తి ఉద్యోగాలలో ఒత్తిడి ఉంటుందని ఆయన గుర్తు చేశారు.ఇది ఏమైనాప్పటికీ ఆ ఒత్తిడిని జయించేందుకు.ఈ విధంగా సమయాన్ని కేటాయించి క్రీడలలో ప్రాతినిధ్యం వహిస్తూ ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన కోరారు.ఈ నేపథ్యంలో గత 33 సంవత్సరాలుగా నిజామాబాద్ నగర జర్నలిస్టులు ఐక్యతతో ప్రతి సంవత్సరం తోటి జర్నలిస్టు మిత్రుడు మల్లెపూల నరేంద్రను స్మరించుకుంటూ.ఈ వేదిక ద్వారా ఆ ఐక్యతను వ్యక్తపరచడం గొప్ప విషయం అన్నారు. అంతకు ముందు మల్లె పూల నరేంద్ర మెమోరియల్ కమిటీ చైర్మన్ సాయిలు మాట్లాడుతూ మన మధ్యలో ఉన్న నరేంద్ర మన మధ్య లేనప్పటికీ ఆయనను గుర్తు చేసుకుంటూ ప్రతి సంవత్సరం ఈ విధంగా క్రీడా పోటీలు నిర్వహిస్తున్నామన్నారు.ఇదిలా ఉండగా ప్రతి సంవత్సరం వివిధ పాఠశాలలలో చదువుతున్న విద్యార్థులకు సైతం పలు క్రీడాంశాలలో పోటీలు నిర్వహించే వాళ్ళని అని వారి కారణాలవల్ల ఈసారి కేవలం జర్నలిస్టులకు మాత్రమే ఈ క్రీడలు నిర్వ హిస్తున్నమన్నారు.ఈ క్రీడా పోటీలను విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ క్రీడా స్ఫూర్తిని చాటాలని ఆయన ఆకాంక్షించారు.అనంతరం ముఖ్య అతిథుల చేతుల మీదుగా ఇరు జట్లను పరిచయం బ్యాటింగ్ చేసి పోటీలను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీల అభివృద్ధికి దోహదపడే విధంగా ప్రణాళికలు అమలు





టైమ్స్ ఆఫ్ వార్త – సూర్యాపేట జిల్లా ప్రతినిధి

తుంగతుర్తి మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపిపి శ్రీమతి గుండగాని కవితారాములు గౌడ్ అధ్యక్షతన బిపిడిపి-2024-25 బ్లాక్ డేవేలప్మెంట్ ప్రణాళిక అమలు కొరకు సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ఎంపిపి గారు మండలంలోని అన్ని గ్రామ పంచాయితీల అభివృద్ధికి దోహదపడే విధంగా ప్రణాళిక అమలు చేయనున్నట్లు తెలియచేశారు. ప్రభుత్వం లోని అన్ని శాఖల సమన్వయంతో ప్రణాళిక అమలుచేయబడుతుందని ఎంపిడిఓ భీమ్ సింగ్ గారు తెలియచేశారు. ఈ సమావేశంలో ఎంపిటిసిలు, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
ఆదివారం,
28-01-2024


## దళిత బంధు నిధులు వెంటనే విడుదల చేయాలి



టైమ్స్ ఆఫ్ వార్త కామారెడ్డి ప్రతినిధి

దళిత బంధు నిధులు వెంటనే విడుదల చేయాలని దళిత బంధు లబ్ధిదారులు నిజాంసాగర్ చౌరస్తా లో శనివారం మానవహారం నిర్వహించి అనంతరం ధర్నా, రాస్తా రొఖో నిర్వహించారు. దళిత బంధు లబ్ధిదారులు మాట్లాడుతూ ప్రభుత్వం దళిత బంధు లబ్ధిదారుల ఖాతాల్లో జమ అయిన నిధులను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దళితులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడు అన్యాయం చేయలేదని, దళితులకు వెంటనే న్యాయం చేసేలా ఖాతాలో నిధులను విడుదల చేయాలని కోరారు. అనంతరం నిజాంసాగర్ చౌరస్తా నుండి కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి జిల్లా అదనపు కలెక్టర్ చంద్ర మోహన్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రేమ్ కుమార్, స్వామి, రవి, బాలమని, ఎల్లమ్, నర్సింలు, బాలరాజు, రాజు, ధన్ రాజ్, సిద్ద రాములు, రాజేందర్, వెంకటేష్, నర్సింలు, గంగారాం తదితరులు పాల్గొన్నారు.

## వరి పంటలను సందర్శించిన వ్యవసాయ అధికారులు



టైమ్స్ ఆఫ్ వార్త - కామారెడ్డి ప్రతినిధి

జిల్లాలోని బిబిపేట గ్రామంలో వరి పొలాలను శనివారం వ్యవసాయ అధికారులు సందర్శించారు. వరిలో కాండం తొలుచు పురుగును ( మోగి పురుగు) గమనించారు. వరి నాటిన 20 రోజుల లోపు కారటప్ హైడ్రో క్లోరైడ్ 4జి గుళికలు ఎకరానికి 8 కిలోల చొప్పున ఇసుకతో కలిపి వేసినచో మోగి పురుగును నియంత్రణ చేయవచ్చన్నారు. 20 రోజుల దాటినా వరికి నివారణ కు కార్టాఫ్ హైడ్రో క్లోరైడ్ 50% ఎస్ పి మందును ఎకరానికి 400 గ్రా. లేదా క్లోరాంతనిలిప్రోల్ 60 మి. లి లేదా టెట్రానిలిప్రోలు 100 ఎం ఎల్ ఎకరానికి పిచికారి చేసినట్లయితే మోగి పురుగును నివారించవచ్చని సూచించారు. పొలాల గట్ల మీద కలుపు వల్ల అధిక యూరియా వాడకం వల్ల అగ్గి తెగులు కూడా కొన్ని చోట్ల ఆశించింది దాని నివారణకు ట్రీయసైక్లోజోల్ 120 గ్రా. ఎకరానికి పిచికారీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏ ఈ ఓ రాఘవేంద్ర, బీబీపేట రైతులు పాల్గొన్నారు.

## తుంగతుర్తి పట్టణంలో
## మెయిన్ రోడ్డుపై గుంపులు గుంపులుగా కుక్కలు..

**పాదాచారులు ద్విచక్ర వాహనదారులు బెంబేలు..**



టైప్స్ ఆఫ్ వార్త - సూర్యాపేట జిల్లా ప్రతినిధి

తుంగతుర్తి పట్టణంలో పలు వీధులలో గుంపులు గుంపులుగా కుక్కలు వీధులలో తిరుగుచు కొంతమంది పాదాచారులను కరవడం తోపాటు ద్విచక్ర వాహనదారులకు ఏ వీధిలో చూసిన కుక్కల గుంపుతో తిరగడంతో రెండు రోజుల క్రితం ద్విచక్ర వాహనదారుడు గవర్నమెంట్ హాస్పిటల్ లో పనిచేస్తున్న ఆకారపు భాస్కర్ అనే వ్యక్తి ద్విచక్ర వాహనానికి కుక్కలు అడ్డుగా వచ్చి వాటికి తగిలి కింద పడిపోయి తీవ్ర గాయాలపాలు అయ్యాడు అదేవిధంగా ఇంకా చాలామంది ద్విచక్ర వాహనదారులు గాయాల పాలు అయ్యి మొరపెట్టుకుంటున్నారు తక్షణమే గ్రామపంచాయతీ సిబ్బంది పంచాయతీ సెక్రెటరీలు కుక్కల బాధ నుంచి పాదాచారులను ద్విచక్ర వాహనదారులను కాపాడాలని కోరుతున్నారు ఇంకా కొన్ని కుక్కలకు పిచ్చి లేసి గజ్జి కుక్కలతో తిరగడంతో రేబిస్ వ్యాధితో ఒకపక్క కుక్కలు మరోపక్క కొన్ని వీధులలో ప్రజలకు సోకడంతో చాలా అనారోగ్య పాలవుతున్నామని గ్రామ ప్రజలు గగ్గోలు పెడుతున్నారు తక్షణమే జిల్లా అధికారులు స్పందించి కుక్కల బెడద నుండి గ్రామాలలోని ప్రజలను రక్షించాలని పలు గ్రామాల ప్రజలు కోరుతున్నారు తుంగతుర్తి హాస్పిటల్ కు పలు వీధులలోనే ప్రజలు మూడు రోజులకు ఒకసారి కుక్క కరిచినట్లుగా ఇంజక్షన్లు వేయించుకోవడం జరుగుతుందన్నారు తక్షణమే మా బాధలను చూసి కుక్కల గుంపుల నుండి మమ్ములను రక్షించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## కాంగ్రెస్ పార్టీ విజయం కోసం కార్యకర్తలు సమన్వయంతో కృషి చేయాలి

**రంగారెడ్డి జిల్లా మహిళా వైస్ ప్రెసిడెంట్ జ్యోతి భీమ్ భరత్**

టైమ్స్ ఆఫ్ వార్త - శంకర్‌పల్లి:



రానున్న ఎంపీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ విజయం కోసం కార్యకర్తలు సమ న్వయంతో కృషి చేయాలని రంగారెడ్డి జిల్లా మహిళా వైస్ ప్రెసిడెంట్ జ్యోతి బీమ్ భరత్ అన్నారు. శనివారం శంకర్‌పల్లి మండల పార్టీ వైస్ ప్రెసిడెంట్ నసిరుద్దీన్ జ్యోతిని మర్యాద పూర్వకంగా కలిశారు. జ్యోతికి జిల్లా పదవి వచ్చినందుకు గాను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియ జేశారు. బద్రి నర్సింలు గౌడ్ ఉన్నారు.

# ఎంపిపి శ్రీనివాస్‌పై అవిశ్వాస ప్రచారం అవాస్తవం

## ఎడపల్లి ఎంపిటిసిలు..







టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి ఎంపిపి కొండెంగల శ్రీనివాస్ పై ఎంపిటిసిలు అవిశ్వాసం పెట్టనున్నారని కాంగ్రెస్ పార్టీ నాయకులు చేస్తున్న ప్రచారంలో ఎలాంటి వాస్తవం లేదని,ఎంపిపిపై అవిశ్వాసం పెట్టె ప్రసక్తి లేదని ఎడపల్లి ఎంపిటిసిలు స్పష్టం చేశారు.శనివారం ఎడపల్లి మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారుఈవిషయం స్పష్టం చేశారు.ఎంపిపిపై అవిశ్వాసమంటూ సోషల్ మీడియాలో, కొన్ని పత్రికలలో వచ్చిన వార్తలు అన్ని అవాస్తవమని వారు తెలిపారు. ఎంపిపి శ్రీనివాస్ గత ఐదేళ్ళుగా ఎంపిటిసిలకు ప్రతీ పనిలో సంపూర్ణ సహకారం అందిస్తున్నారని,ఏసమస్య వచ్చినా దగ్గరుండి సమస్యలు తీరుస్తున్నారని వారు తెలిపారు. ఎంపిపిపై మాకు అవిశ్వాసం పెట్టె అవసరం లేదని వారు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎంపిపిపై రాజకీయ కక్ష్యతో లేని అంశాన్ని తెరపైకి తెచ్చి ఎంపిటిసిల మద్య విబేదాలు సృష్టించి ఎంపిటి సిల సఖ్యతని దెబ్బతీయాలని ప్రయత్నిస్తు న్నారని ఇలాంటి చర్యలకు పాల్పడితే సహించేది లేదని వారు హెచ్చరించారు. అనంతరం ఎంపిపి శ్రీనివాస్ మాట్లాడుతూ...తనకు ఎంపిపి పదవి మాజీ ఎమ్మెల్యే షకీల్ సహకారంతో వచ్చిందని ఆయన ఒక్క ముక్క చెబితే ఇప్పటికిప్పుడు ఎంపిపి పదవికి రాజీనామ చేస్తానని ఆయన అన్నారు.కావాలనే తనపై కాంగ్రెస్ నాయకులు, బిఆర్ ఎస్‌లో కొనసాగుతున్న కొంత మంది కాంగ్రెస్ పార్టీ తొత్తులు తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు.ఎమ్మెల్యే ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీలో వుంటూ కాంగ్రెస్ పార్టీ గెలుపుకు పనిచేసిన తమ పార్టీ నాయకులు తనపై అవిశ్వాసమంటూ, తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ఇలాంటి వారిని మాజీ ఎమ్మెల్యే గుర్తిం చారని, వారిపై త్వరలో పార్టీ క్రమ శిక్షణ చర్యలు తీసుకో నున్నారని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపీ ఇమ్రాన్ ఖాన్, ఎంపిటిసి మంద సంజీవ్, షేక్ జావిద్ బాబా, నాయుడి స్రవంతి, గుంజరి మనీషారెడ్డి, వనజ నాగరాజు, బిల్లా సుమ లత అనిల్,బద్దోళ్ల పద్మముత్తెన్న, తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంటు ఎన్నికల్లో సత్తా చూపుతాం

**కాంగ్రెస్, బీజేపీ ఒక్కటే : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్**

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

పార్లమెంటు ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ సత్తా చూపెడతామని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ అన్నారు. హైదరాబాద్ జూబ్లీహిల్స్ నియోజకవర్గ కార్యకర్తల సమీక్ష సమావేశం శనివారం హైదరాబాద్ యూసఫ్‌గూడలో ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో సికింద్రాబాద్ పార్లమెంట్ స్థానాన్ని కైవసం చేసుకుంటామని చెప్పారు. అసెంబ్లీ ఎన్నికల్లో స్వల్ప మెజార్టీతో 14 ఎమ్మెల్యే సీట్లు కోల్పోయామని, చిన్న, చిన్న పొరపాట్ల వల్ల జిల్లాల్లో ఓటర్లు బీఆర్ఎస్‌కు దూరమయ్యారన్నారు. అయితే గ్రేటర్ హైదరాబాద్‌లో ప్రతి ఒక్కరూ బీఆర్ఎస్‌ను ఆదరించారని చెప్పారు. ముఖ్యంగా జూబ్లీహిల్స్ నియోజకవర్గం బీఆర్ఎస్‌కు కంచుకోట అని రుజువు చేస్తూ ఎమ్మెల్యేగా మూడోసారి మాగంటి గోపీనాథ్‌ను గెలిపించారని, ఓటర్లకు ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ నాయకులు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా కేసీఆర్‌పై విమర్శలు చేస్తున్నారన్నారు. వంద రోజుల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు నెరవేర్చకుంటే, ప్రజల తరఫున పోరాటం చేసి కాంగ్రెస్ నాయకులను పరుగులు పెట్టిస్తామని హెచ్చరించారు. కాంగ్రెస్, బీజేపీలు రెండూ ఒక్కటే అని, ఎంపీ సీట్లు పంచుకోవాలని చూస్తున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్‌లో చేరిన విష్ణువర్ధన్‌రెడ్డిని అభినందించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్‌లు రాజ్‌కుమార్ పటేల్, దేదీప్యరావు, వనజా సంగీత, పార్టీ అన్ని డివిజన్ల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. సమావేశం అనంతరం కేటీఆర్ యూసఫ్‌గూడ నుంచి తెలంగాణ భవన్ వరకు ఆటోలో వెళ్లారు. ఆటో డ్రైవర్లకు సంఘీభావం తెలుపుతూ అండగా ఉంటామని చెప్పారు.

## నాణ్యతా ప్రమాణాలతో త్వరితగతిన పూర్తి చేయ్యాలి

**రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, జౌళిశాఖ**

**మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**



టైమ్స్ అఫ్ వార్త - ఖమ్మం

ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రం పనులను నాణ్యతా ప్రమాణాలతో త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, జౌళిశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శనివారం మంత్రి రఘునాథపాలెం మండలం మంచుకొండ గ్రామంలో రూ.20 లక్షల అంచనావ్యయంతో నిర్మించనున్న ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రం నిర్మాణ పనులకు మంత్రి శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించేందుకు జిల్లా కేంద్రంలో అన్ని సౌకర్యాలతో కార్పోరేటు స్థాయిలో వైద్య సేవలందిస్తున్న జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రికి అనుసందానంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఉప కేంద్రాలు నిర్మించి పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న వైద్య సేవలను గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని మంత్రి కోరారు.గ్రామ సర్పంచ్ వాంకుడోతు విజయ, రఘునాథపాలెం తహశీల్దారు విల్సన్, ఎంపిడి.ఓ రామకృష్ణ, మండల విద్యాధికారి శ్రీనివాస్, మెడికల్ అఫీసర్ బాలకృష్ణ, ప్రోగ్రామ్ ఆఫీసర్ నిలోహణ, వ్యవసాయ శాఖ ఏడి శ్రీనివాస్, ట్రైబల్ వెల్ఫేర్ ఇ.ఇ తాణాజి, పంచాయితీరాజ్ డి.ఇ ఆదిత్యనాధ్, ఆర్అండ్‌బి ఏఇ. విశ్వనాధ్, అధికారులు, ప్రజాప్రతినిధులు వైద్య సిబ్బంది తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పాఠ్య పుస్తకాలలో రాజ్యాంగ పీఠికను చేర్చాలి

**రాజ్యాంగ విలువలు లక్ష్యాలు విద్యార్థులకు,ప్రజలకు చైతన్యం చెయ్యడం లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా వైఫల్యం...**

**సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్...**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



కూకట్ పల్లి నియోజకవర్గం బాలానగర్ ,రాజుకాలని బీసీడబ్ల్యు అడ్డా లో భవన నిర్మాణ కార్మికుల తో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో సీఐటీయూ మేడ్చల్, మల్కాజి గిరి జిల్లా సహాయ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్ పాల్గొని మాటాడుతూ బాబా సాహెబ్ డాక్టర్ బీఆర్ అంబెడ్కర్ తన భుజస్కంధాలపై రాజ్యాంగ బాధ్యతలు తీసుకోని దేశంలో అణగారిన వివక్ష కు గురి అవుతున్న మహిళలకు స్వేచ్ఛ ను ఇచ్చిన రాజ్యాంగం 74సం. లు పూర్తి చేసుకుని75వ సం.లోకి అడుగులు వేస్తున్నాం కానీ దేశంలో రాజ్యాంగ విలువలు.లక్ష్యాలు విద్యార్థులకు,ప్రజలకు చైతన్యం చెయ్యడం లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా వైఫల్యం చెందాయి అని,పాఠ్య పుస్తకాలలో రాజ్యాంగ పీఠికను చేర్చాలి అన్నారు . దేశంలో రాజ్యాంగం ప్రమాదంలో పడింది అన్నారు బీజేపీ కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగ విలువలను కూనీ చేస్తుంది అని ఆవేదన వ్యక్తంచేశారు ప్రజలు, కార్మికులు ,రైతు,వ్యవసాయ కూలీలు ఐక్యంగా కార్మిక ,కర్షక మైత్రి గా కలిసి ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలను అమలు చేస్తున్న బీజేపీ కేంద్ర ప్రభుత్వం యొక్క మెడలు వంచి తగిన బుద్ధి వచ్చేలా చూడాలని వచ్చే నెల ఫిబ్రవరి 16న గ్రామీణ (భారత్ బంద్) బంద్ నీ జయప్రదం చెయ్యాలని కార్మికుల ను కోరారు ఈ కార్యక్రమంలో బీసీడబ్ల్యు యూనియన్ అధ్యక్షుడు బి.ఆనంద్, నాయకులు లాజర్, మోహన్ రావు, మాణిక్యం, యోగేష్,మన్నెం వెంకటేశ్వర్లు, కె.ప్రసాద్,ఎస్ కె. భాష, రాజు తదితరులు పాల్గొన్నారు....

## శంకర్‌పల్లి రైల్వే స్టేషన్ సలహాదారు కమిటీ మెంబర్ గా బీర్ల సురేష్ యాదవ్

టైమ్స్ ఆఫ్ వార్త - శంకర్‌పల్లి:



శంకర్‌పల్లి బిజెపి మున్సిపల్ అధ్యక్షుడు బీర్ల సురేష్ యాదవ్ కు పార్టీ మరో పదవి కట్టబెట్టింది. శంకర్‌పల్లి స్టేషన్ కమిటీ మెంబర్ గా నియమిస్తూ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ శంకర్‌పల్లి స్టేషన్ సలహాదారు కమిటీ మెంబర్ గా సికింద్రాబాద్ డివిజన్ కింద ఉంటుందన్నారు. ఈ పదవి రెండు సంవత్సరాల కాలం ఉంటుందని, తనపై నమ్మకం ఉంచి స్టేషన్స్ సలహాదారు కమిటీ మెంబర్ గా నియమించినందుకు బిజెపి నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

## మున్నూరు కాపు ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని

**మంత్రి పొన్నం ప్రభాకర్ తో మున్నూరు కాపు సంఘం**

**తెలంగాణ రాష్ట్రం రాష్ట్ర సభ్యుల భేటీ..**





టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

వేములవాడ నియోజకవర్గం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అది శ్రీనివాస ఆధ్వర్యంలో మున్నూరు కాపు సంఘం, తెలంగాణ రాష్ట్రం, రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొండ దేవయ్య పటేల్ అధ్యక్షతన 33 జిల్లాల అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు, అధ్యక్షురాలు, కార్యవర్గ సభ్యులు అందరూ కలిసి శనివారం ఉదయం 11 గంటలకు రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ తో సచివాలయం లో వారి కార్యాలయం యందు ప్రత్యేక భేటీ అయి ఈ విధంగా తెలియజేస్తూ తెలంగాణ రాష్ట్రంలో మున్నూరు కాపులు 54 లక్షల మందికి పైగా ఉన్నారు, రాష్ట్రంలోని మున్నూరు కాపులు అందరూ పేద మధ్య తరగతి కుటుంబాలకు చెందినవారు, అధిక శాతం కూలి నాలి చూసుకుంటూ వ్యవసాయమే జీవనఆధారంగా జీవిస్తున్నారు, ఆర్థిక పరిస్థితులు అనుకూలించక, ఉన్నత విద్యను అభ్యసించలేక, విద్యా ఉపాధి ఉద్యోగ రంగాల్లో వెనుకబడిపోయి కూలీలుగా మారుతున్నారు, మన పిల్లలు భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తారని కోరుకుంటున్నాము, మున్నూరు కాపు కార్పొరేషన్ జనాభా ప్రాతిపాదన ఏర్పాటు చేసి నిధులను మంజూరు చేయాలని, జిల్లాకు రెండు ఎకరాలు భూమి, మూడు కోట్ల రూపాయలు బాల, బాలికల హాస్టల్ భవన నిర్మాణానికి కేటాయించాలన, జనాభా ప్రాతిపాదన మాకు అన్ని రంగాలలో రాజకీయ రంగంలో సముచిత ప్రాధాన్యత ఇవ్వాలని, కోకాపేట్ లో మున్నూరు కాపులకు గత ప్రభుత్వం ఐదు ఎకరాల భూమి, ఐదు కోట్ల రూపాయలు కేటాయించారు కానీ ఇప్పటివరకు నిధులు విడుదల కాలేదు, మంజూరు కాబడిన ఐదు కోట్లతో పాటు మరో ఐదు కోట్ల నిధులను మంజూరు చేయాల్సింది అని కోరుతూ మంత్రి కి వినతి పత్రం అందజేశారు...

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
ఆదివారం,
28-01-2024


## జన విజ్ఞాన వేదిక మండల కన్వీనర్ ఎడ్ల గోపయ్య ఆధ్వర్యంలో చెకుముకి టాలెంట్ టెస్ట్



టైమ్స్ ఆఫ్ వార్త - సూర్యాపేట జిల్లా ప్రతినిధి

తుంగతుర్తి మండల కేంద్రంలో చెకుముకి టాలెంట్ టెస్ట్‌లో జిల్లా స్థాయికి ఎంపికైన పాఠశాల లు ఇంగ్లీష్ మీడియం ప్రభుత్వ పాఠశాలల విభాగంలో టీఎస్ ఆర్ఎస్ బాలుర గురుకుల పాఠశాల తెలుగు మీడియం విభాగంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అన్నారం ప్రైవేట్ పాఠశాలల్లో మేరీ మదర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల మండల స్థానంలో ప్రథమ స్థానం పొంది జిల్లా స్థాయికి ఎంపిక కావడం జరిగింది వీరికి ఎంపిపి గుండగాని కవితా రాములు గౌడ్ బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ బోయిని లింగయ్య కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కొండగడుపుల యాకయ్య, గురువయ్య వెంకట్ రెడ్డి, భాస్కర్ మండల పరిధిలోని వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు, పాల్గొన్నారు

## బిపిడిపిపై ఎంపీడీఓ కార్యాలయంలో ప్రత్యేక సమావేశం





టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

గ్రామాల్లో చేపట్టే అభివృద్ధి పనులపై ఎంపీటీసీలు, అధికారులతో చర్చించి నిర్ణయించేందుకు ఎడపల్లి మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీపీ శ్రీనివాస్ అధ్యక్షతన2024బి25 సంవత్సరంనకు మండల గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక బీపీడీపీ తయారుపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈసందర్భంగా శనివారం మండలంలోని ఎంపిటిసిలతో, మండల అధికారులతో అభివృద్ధి గురించి సమావేశంలో చర్చించారు.ఈసందర్భంగా ఎంపీడీవో గోపాలకృష్ణ మాట్లాడుతూ... వచ్చే సంవత్సరానికి 15వ ఆర్థిక సంఘం నిధులు 26లక్షల ఇరవై ఒక్కవేల రూపాయలు మంజూరు కానున్నాయని దీనికి గాను టైడ్ గ్రాంట్ కింద 15 లక్షల 64వేలు,అన్ టైడ్ గ్రాంట్ కింద పదిలక్షల63 వేలరూపాయలు ఖర్చు చేయాల్సి ఉంటుందని అన్నారు. అయితే ఈనిధుల్లో 25% శాతం నిధులను సూచించిన 42 పనులకు ఖర్చు చేయాలని మిగతా నిధులను అత్యవసర వాటికి వ్యయం చేయాలని నిర్ణయించాలన్నారు. ప్రణాళికలు రూపొందించిన అనంతరం వాటిని ఆన్లైన్లో పొందుపరచాలని తద్వారా నిధుల వినియో గానికి అనుకూలంగా ఉంటుందని అన్నారు.అనంతరం పలుశాఖల అధికారులతో సమీక్షించారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఇమ్రాన్ ఖాన్,వ్యవసాయ అధికారి సిద్దిరామేశ్వర్,ఏపీఓ శ్రీవాణి, పలువురు ఎంపీటీసీలు పలుశాఖల అధికారులు హాజరయ్యారు.

## సిఐ మహేందర్ రెడ్డి బదిలీ

### నూతన సిఐగా బాలభద్ర రవి



టైమ్స్ ఆఫ్ వార్త - మందమర్రి:

మందమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ గా విధులు నిర్వహించిన జి మహేందర్ రెడ్డి ఐజిపి మల్టీ జోన్ 1 కు బదిలీ కాగా, ఆయన స్థానంలో అదిలాబాద్ పిఎస్ఆర్ పరిధిలో (అటాచ్డ్ పై హైదరాబాద్ (ట్రాఫిక్ సేఫ్టీ వింగ్)లో విధులు నిర్వహిస్తున్న బాలభద్ర రవి మందమర్రి సర్కిల్ కు బదిలీ అయ్యారు. రవి గతంలో పట్టణ పోలీస్ స్టేషన్ లో ఎస్సై గా విధులు నిర్వహించారు. కాగా గత సంవత్సరం మార్చి 18న మందమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన మహేందర్ రెడ్డి అనతి కాలంలో సర్కిల్ పరిధిలో ప్రజల మన్ననలు పొందారు. సర్కిల్ పరిధిలో శాసనసభ ఎన్నికలను, సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించిన ఖ్యాతిని పొందారు.

## రసాభాసగా మండల సర్వసభ్య సమావేశం

### సమస్యలపై అధికారులు నిలదీసిన సభ్యులు

టైమ్స్ ఆఫ్ వార్త - మందమర్రి:

మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో నిర్వహించిన 21వ సాధారణ సర్వసభ్య సమావేశం రసాభాసగా సాగింది. సభ్యులు పలు సమస్యలపై అధికారులను నిలదీశారు. గత ప్రభుత్వం హయాంలో రైతులకు పెట్టుబడి సాయం కింద రైతుబంధు చెల్లించడం జరిగిందని, నేటికీ రైతుబంధు ఎందుకు చెల్లాలించడం లేదని అధికారులను ప్రశ్నించారు. అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. దీనికి మండల వ్యవసాయ అధికారి రాజేష్ బదులిస్తూ రెండు ఎకరాలు లోపు రైతులకు రైతుబంధు అందించడం జరిగిందని వివరించారు. గత ప్రభుత్వం మాదిరి రైతులందరికీ రైతుబంధు చెల్లించాలని సభ్యులు డిమాండ్ చేశారు. అదేవిధంగా గత ప్రభుత్వం పామాయిల్ రైతులను ప్రోత్సహిస్తూ, మండలంలో పామాయిల్ పరిశ్రమ ఏర్పాటుకు పూనుకుందని, ప్రస్తుతం కేటాయింపులో గందరగోళం నెలకొందని, పామాయిల్ పరిశ్రమ ఏర్పాటు చేయకపోతే పంట వేసిన రైతులకు నష్టం వాటిల్లుతుందన్నారు. అనంతరం పలు డిమాండ్ల మేరకు తీర్మానం చేశారు. ఈ సమావేశానికి మండల ఎంపిపి గుర్రం మంగా గౌడ్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి ఎల్ రాజకుమార్, మండల జడ్పిటిసి వేల్పుల రవి, కో ఆప్షన్ సభ్యుడు నసీరోద్దీన్, పిఏసిఎస్ చైర్మన్ ఎస్ ప్రభాకర్, ఎంపిడిఓ పి శశికళ, మండల తహాశీల్దార్ చంద్రశేఖర్, ఎంఇఓ రమేష్, మండలంలోని అన్ని గ్రామాల సర్పంచులు, ఎంపిటిసి లు, ప్రభుత్వాధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మినరల్ వాటర్ ప్లాంటును ప్రారంభించిన ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని



నాగులవంచ లో వంకాయలపాటి రామయ్య, వీరయ్య చౌదరి జానపకార్థం ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో వంట గది, డైనింగ్ హాల్, ఫంకక్షను హాల్ వద్ద ఎరప్పాటు చేశిన మినరల్ వాటర్ ప్లాంటు లను వివిసి ట్రస్ట్ అధినేత వంకాయలపాటి రాజేంద్ర ప్రసాద్ తో కలసి, ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క్ శనివారం ప్రారంబించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అలిశ్యం నాగమణి, ఎంపిటిసి లు కంభం సరోజినీ, మునుకుంట్ల నాగరత్నం, కాంగ్రెస్ నాయకులు అంబటి వెంకటేశ్వరరావు, అలిశ్యం బస్వయ్య తదితరులు పాలొగొన్నారు.

## పల్లె దవఖానాను ప్రారంభించిన ఉప ముఖ్యమంత్రి మల్లు



టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

చిన్నమండవలో పల్లె దవఖానా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రారంభించారు.

## సబ్ స్టేషన్ ప్రారంభోత్సవం



ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖా మంత్రి మల్లు భట్టి విక్రమార్క శనివారం చింతకాని మండలం కోదుమూరు గ్రామంలో రూ. 1.50 కోట్ల వ్యయంతో నిర్మించిన 33/11కెవి విద్యుత్ సబ్ స్టేషన్ కు ప్రారంభోత్సవం చేశారు.

## సొంత గూటికి చేరిన పాతర్లపాడు సర్పంచ్ కాంద్ర పిచ్చయ్య

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

కాంగ్రెస్ నుంచి గ్రామ సర్పంచ్ గా గెలిచిన పాతర్లపాడు సర్పంచ్ కాంద్ర పిచ్చయ్య తెరాస తీర్థం పుచ్చుకున్నారు. శనివారం నాగులవంచ లో ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క్ సమక్షంలో తిరిగి సర్పంచ్ కాంద్ర పిచ్చయ్య తన 20 మంది అనుచరులతో కాంగ్రెస్లో చేరారు. విరందరికి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గప్రసాద్ పార్టీ కండువాలు కప్పి సాధరంగా కాంగ్రెస్ పార్టీ లోకి ఆహ్వానించారు.

## భట్టికి ఘన స్వాగతం పలకిన మండల ప్రజలు

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని



ఉపముఖ్యమంత్రి హోదా లో తొలి సారిగా చింతకాని మండలం కు విచ్చేసిన మల్లు భట్టి విక్రమార్క కి కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో పాటు, చింతకాని మండల ప్రజలు ఘన స్వాగతం పలికారు. బారీ గజమాలతో సత్కారించారు. అడుగుడుగునా పూల వర్షం కురిపించారు. బట్టి కి ఘన పౌర సన్మామానం చేశారు.

## కాళేశ్వరంపై నిపుణుల కమిటీ

(మొదటి పేజీ తరువాయి)..

ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. తెలంగాణ ఏర్పడినప్పటి నుంచి ఇప్పటివరకు కృష్ణాజలాలకు సంబంధించి జరిగిన సమావేశాలు, కేఆర్ఎంబీ ఎజెండాలు, చర్చల వివరాలు, మినిట్స్, నిర్ణయాలు, ఒప్పందాలన్నింటిపై సమగ్ర నివేదిక సిద్ధం చేయాలని ఇరిగేషన్ అధికారులను సీఎం ఆదేశించారు. వీటన్నింటిపై అఖిలపక్ష సమావేశంలో చర్చిద్దామని సీఎం అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో 811 టీఎంసీల కష్ణా జలాల వాటాలో ఏపీకి 512, తెలంగాణకు 299 టీఎంసీలకు ఎందుకు ఒప్పుకోవాల్సి వచ్చింది ? అప్పుడేం చర్చలు జరిగాయి ? ఏమేం నిర్ణయాలు జరిగాయి? తదితర అంశాలపై అఖిల పక్ష సమావేశంలో చర్చించాలని సీఎం చెప్పారు. ప్రతిపక్షాలు చేస్తున్న వాదనల్లో నిజమెంత, అప్పుడు నిర్ణయాలు తీసుకున్నదెవరు, వాటన్నింటినీ ప్రజల ముందు ఉంచాలని సీఎం అన్నారు. తెలంగాణ ప్రజలకు మంచి జరిగే సలహాలు, సూచనలు తప్పకుండా ప్రభుత్వం స్వీకరిస్తుందని అభిప్రాయపడ్డారు.

'కేఆర్ఎంబీకి ప్రాజెక్టులను అప్పగించలేదు'

నాగార్జునసాగర్, శ్రీశైలం ప్రాజెక్టులను కేఆర్ఎంబీకి అప్పగించినట్లు వస్తున్న ఆరోపణలపై ఈ సమావేశంలో చర్చ జరిగింది. ఏ ప్రాజెక్టు అప్పగించలేదనీ, ఎలాంటి ఒప్పందాలపై సంతకాలు చేయలేదని అధికారులు సీఎంకు వివరణ ఇచ్చారు. 'కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చి 45 రోజులైందనీ, ఈ కొద్ది రోజుల్లోనే ఎప్పుడు కష్ణాబోర్డుతో సమావేశాలు జరిగాయి.. ఎవరు హాజరయ్యారు.. ఏమేం నిర్ణయాలు తీసుకున్నారు..? మాకు తెలియకుండా అధికారులేమైనా నిర్ణయాలు చేశారా%ూ%? మీ విభాగం మీద ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతుంటే మీరేం చేస్తున్నారు..' అంటూ ఇరిగేషన్ అధికారులపై సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక రాజకీయ పార్టీగా రాజకీయ విమర్శలు చేయడం వేరు.. శాఖా పరంగా ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తుంటే ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. రాయలసీమకు ఎన్ని నీళ్లు పోతున్నాయి. కష్ణాజలాల్లో ఎంత వాటా ఉందో వాళ్లకు తెలియదా..? వాటాకు మించి నీటిని తోడుకుపోతుంటే పదేండ్లు అధికారంలో ఉన్న ప్రభుత్వం ఏం చేసిందో.. అఖిల పక్ష సమావేశంలో చర్చకు పెడుదామని సీఎం వ్యాఖ్యానించారు.

ఆయకట్టుపై గందరగోళం : ప్రాజెక్టులవారీగా ఆయకట్టు వివరాలలో కొంత గందరగోళం ఉందని సీఎం అన్నారు. గ్రామాలు, మండలాల వారీగా ప్రాజెక్టుల ఆయకట్టు వివరాలు సిద్ధం చేయాలని సాగునీటి శాఖ ఉన్నతాధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా పెండింగ్ ప్రాజెక్టులపై వివరాలను అధికారులు, సీఎంకు నివేదించారు. ప్రాధాన్యతల క్రమంలో పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని చెప్పారు.

పాలమూరుపై ఆరా : పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు ప్రస్తుత పరిస్థితిపై సీఎం ఆరా తీశారు. కల్వకుర్తి ప్రాజెక్టుకు సంబంధించి భూసేకరణ ఎందుకు ముందుకు సాగడం లేదని అధికారులను ప్రశ్నించారు. నారాయణపేట-కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టాలని అన్నారు. వీలైనంత త్వరగా ఎస్ఎల్బీసీ టన్నెల్ పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ టన్నెల్ పనులను మొదటి ప్రాధాన్యతగా తీసుకోవాలని సూచించారు. ఎస్ఎల్బీసీ పూర్తి చేస్తే 4 లక్షల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందుతుందని గుర్తు చేశారు.

అసంపూర్తి ప్రాజెక్టులకు గ్రీన్‌ఛానెల్ : అసంపూర్తిగా ఉన్న కొన్ని ప్రాజెక్టులను గ్రీన్‌ఛానెల్ ద్వారా వేగంగా పూర్తి చేయాలని సీఎం అధికారులకు కీలక సూచనలు చేశారు. తక్కువ సమయంలో తక్కువ ఖర్చుతో పూర్తయ్యే ప్రాజెక్టులను గుర్తించి ఆయకట్టు రైతులకు నీరందించే చర్యలు చేపట్టాలని అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లాలో కల్వకుర్తి, నెట్టెంపాడు, బీమా, కోయిల్‌సాగర్, నారాయణపేట కొడంగల్ లిఫ్టలను ప్రస్తావించి, తక్కువ ఖర్చుతో పూర్తయ్యే ప్రాజెక్టుల జాబితాను తయారు చేయాలని అన్నారు. ప్రాధాన్యతా క్రమంలో ముందున్న ప్రాజెక్టులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని సూచించారు.

## ప్రజల సంపదకు సంరక్షకులం

### రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధనశాఖామంత్రి మల్లు భట్టి విక్రమార్క

టైమ్స్ ఆఫ్ వార్త - ఖమ్మం



ప్రజల సంపదకు సంరక్షకులుగా వుంటూ, ప్రజల కోసం ఖర్చు పెట్టే బాధ్యతగా ఉంటామని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధనశాఖా మంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. శనివారం ఉపముఖ్యమంత్రి మధిర, చింతకాని మండలాల్లో పర్యటించి పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు చేశారు. మధిర మండలం బయ్యారం గ్రామంలో రూ. 20 లక్షల వ్యయంతో నిర్మించిన గ్రామ పంచాయతీ భవనం, చిలుకూరు గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో అదనపు తరగతి గదులు, డిజిటల్ తరగతి గదులు, నిదానపురం గ్రామంలో రూ. 20 లక్షల వ్యయంతో నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్ర భవనం, చింతకాని మండలం నాగులవంచ గ్రామంలో రూ. 22 లక్షలతో నిర్మించిన రైతు వేదిక భవనం, చినమండవ గ్రామంలో రూ. 20 లక్షల వ్యయంతో నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్ర భవనం, కోదుమూరు గ్రామంలో రూ. 1.50 కోట్లతో నిర్మించిన 33/11 కెవి విద్యుత్ ఉపకేంద్రం, రూ. 16 లక్షల వ్యయంతో నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాలకు ఉప ముఖ్యమంత్రి ప్రారంభోత్సవాలు చేశారు. రాష్ట్రంలో పాదయాత్ర చేసి, ప్రజల సమస్యలు తెలుసుకొని, వాటి పరిష్కారానికి మేనిఫెస్టో రూపొందించినట్లు తెలిపారు. ఆరు గ్యారంటీలు ఇచ్చామని, అందులో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, పేదల ఆరోగ్యానికి పెద్ద పీట వేస్తూ, ఆరోగ్యశ్రీ పరిమితిని రూ. 10 లక్షలకు పెంచామని ఆయన తెలిపారు. కొద్ది రోజుల్లో మరో రెండు హామీలు అమలుచేయనున్నట్లున్నారు. అభివృద్ధి, సంక్షేమానికి కట్టుబడి, ప్రజలు కోరుకునే, ప్రజలు మెచ్చే విధంగా ప్రజలకు సేవ చేస్తామని ఉపముఖ్యమంత్రి అన్నారు. ఈ కార్యక్రమాల్లో అదనపు కలెక్టర్లు బి. సత్యప్రసాద్, డి. మధుసూదన్ నాయక్, జెడ్పి సిఇఓ అప్పారావు, జిల్లా పంచాయతీ అధికారి హరికిషన్, జిల్లా విద్యాధికారి సోమశేఖరశర్మ, జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి డా. బి. మాలతి, జిల్లా వ్యవసాయ అధికారిణి విజయనిర్మల, డిఆర్డీవో విద్యాచందన, పంచాయతీ రాజ్ ఎస్ఇ చంద్రమౌళి, ఆర్ అండ్ బి ఎస్ఇ శ్యామప్రసాద్, విద్యుత్ శాఖ ఎస్ఇ సురేందర్, అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

## ఇందిరమ్మ డెయిరీ ఏర్పాటు చేస్తా

(మొదటి పేజీ తరువాయి)..

చేయడానికి కసరత్తు మొదలైందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. శనివారం చింతకాని మండలం నాగుల వంచ గ్రామంలో రైతు వేదిక భవనాన్ని డిప్యూటీ సీఎం ప్రారంభించారు. అదే విధంగా గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో డైనింగ్ హాల్, వాటర్ ప్లాంట్, చిన్న మండవ గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రం, కొదుమూరు లో గ్రామ పంచాయతీ భవనం, 33/11 కె.వి సబ్ స్టేషన్ ను డిప్యూటీ సీఎం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో జరిగిన కార్యక్రమాల్లో ప్రజలను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. అమూల్ తరహాలో మధిర నియోజకవర్గంలో ఇందిరా డెయిరీ ఏర్పాటు చేయడానికి డిప్యూటీ స్పీకర్ గా ఉన్నప్పుడు బోనకల్ లో స్థలం కూడా మంజూరు చేసినట్లు చెప్పారు. తెలంగాణ రాష్ట్ర పునర్విభజన తర్వాత అధికారంలోకి వచ్చిన బిఆర్ఎస్ ప్రభుత్వం ఈ ప్రాజెక్టును విస్మరించిందని, ఇప్పుడు ప్రజా ప్రభుత్వంలో తిరిగి డెయిరీ ఏర్పాటుకు కసరత్తు మొదలు పెట్టినట్లు చెప్పారు. రాబోయే ఐదు సంవత్సరాల్లో ప్రజల అవసరాలకు అనుగుణంగా ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు వివరించారు. చిన్న మండవ గ్రామానికి ఆర్టీసీ బస్సు వేయించి మహిళలు ఉచితంగా ప్రయాణం చేసేలా చూస్తానని హామీ ఇచ్చారు. గ్రామంలో నెలకొన్న మంచినీటి సమస్యల సైతం పరిష్కరిస్తానని చెప్పారు. మండలంలోని ఆయా గ్రామాలను అనుసంధానం చేస్తూ ఉన్న లింకు రోడ్లను ఈ ప్రవీణ్ వీడియో మార్చడానికి ప్రణాళిక బద్ధంగా ముందుకు వెళ్ళనున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా కొంత మంది మహిళలు దళిత బంధు తమకు రాలేదని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కు మన పెట్టుకున్నారు. వీలైనంత త్వరగా ఇప్పించాలని చేసిన విజ్ఞప్తికి అధికారులతో సమీక్షిస్తానని చెప్పారు.

## ఉత్కంఠ వరితంగా నరేంద్ర మెమోరియల్ క్రికెట్ టోర్నీ

### ఫైనల్ కు చేరుకున్న శ్రీకాంత్, ఆంజనేయులు జట్లు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్





జర్నలిస్టులకు నిర్వహించిన మల్లెపూల నరేంద్ర మెమోరియల్ క్రికెట్ టోర్నీ ఉత్కంఠ భారతంగా కొనసాగింది. ప్రతి సంవత్సరం జర్నలిస్టు మల్లెపూల నరేంద్ర స్మారకార్థం నిర్వహించే వివిధ క్రీడా పోటీల్లో భాగంగా శనివారం పోలీస్ పరేడ్ గ్రౌండ్లో క్రికెట్ మ్యాచ్ నిర్వహించారు. ఇందులో పాల్గొన్న నాలుగు జట్లను చిట్టీలు వేసి ఆడించారు. ముందుగా జరిగిన పంచ రెడ్డి శ్రీకాంత్ వర్సెస్ ఆంజనేయులు జట్ల మధ్య జరిగిన ఈ మ్యాచ్లో మొదట బ్యాటింగ్ చేసిన శ్రీకాంత్ జట్టు నిర్ణీత 12 ఓవర్లలో 98 పరుగులు చేసింది. ఈ జట్టులో బ్యాట్స్మెన్ శ్రీకాంత్ (దిశ) అద్భుతమైన బ్యాటింగ్ ప్రదర్శించి 26 బంతుల్లో ఆరు బౌండరీ లో ఒక సిద్ధార్థ 43 పరుగులు చేశాడు. అనంతరం బ్యాటింగ్ బరిలోకి దిగిన ఆంజనేయులు జట్టు ఆధ్యాంతం గెలుపు దిశగా పోరాడింది. ఇందులో జట్టు బ్యాట్స్మెన్ భానుతేజ అద్భుతమైన బ్యాటింగ్ ప్రదర్శించి రెండు బౌండరీలు ఒక సిక్సర్ తో వ్యక్తిగతంగా 26 పరుగులు చేయడమే కాకుండా జట్టును గెలిపించేందుకు తనదైన శైలిలో ఆట తీరును ప్రదర్శించాడు. మ్యాచ్ పూర్తి అయ్యేందుకు మరో నాలుగు బంతులు మిగిలి ఉండగానే చివరి ఓవర్ లోని రెండవ బంతిని బౌండరీకి తరలించి విజయ లక్ష్యాన్ని చేదించారు. దీంతో ఆంజనేయులు జట్టు 7 వికెట్ల తేడాతో విజయం సాధించి ఫైనల్ కి చేరుకుంది. అనంతరం జరిగిన రెండో మ్యాచ్లో సుభాష్ వాగ్మారే పులగం శ్రీకాంత్ జట్లు తెలపడ్డాయి. ఇందులో మొదట చాటింగ్ చేసిన సుభాష్ జట్టు నిర్ణీత 12వ ఓవర్ లలో 110 పరుగులు చేసింది. అనంతరం బ్యాటింగ్ బరిలోకి దిగిన శ్రీకాంత్ జట్టు ఓపెనింగ్ బ్యాట్స్మెన్లు శ్యాంసుందర్, దివాకర్ గౌడ్ అద్భుతమైన బ్యాటింగ్. మొదటి బంతిని ఎదుర్కొని స్ట్రైకింగ్ లో ఉన్న శ్యాంసుందర్ తనదైన శైలిలో బ్యాటింగ్ ప్రదర్శించి ప్రతి బంతిని బౌండరీకు తరలించడంలో సఫలీకృతుడయ్యాడు. దీంతో వ్యక్తిగత 55 పరుగులు కాకుండా హాఫ్ సెంచరీని పూర్తి చేశాడు. అదేవిధంగా మరో బ్యాట్స్మెన్ దివాకర్ గౌడ్ 26 పరుగులు చేశాడు. ఇందులో 110 పరుగుల లక్ష్యాన్ని ఎదుర్కొన్న శ్రీకాంత్ జట్టు 113 పరుగులు చేసి ఆరు వికెట్ల తేడాతో విజయం సాధించి ఫైనల్ కి చేరుకుంది. ఆదివారం జరిగే ఫైనల్ మ్యాచ్లో ఆంజనేయులు జట్టు వర్సెస్ పులగం శ్రీకాంత్ జట్లు తలపడనున్నాయి. ఈ మ్యాచ్ లకు శ్రీనివాస్ రెడ్డి, మల్లెపూల చారి ఎంపైర్లుగా వ్యవహరించారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948189066